neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03 23 గురువారం, ఏప్రిల్ 2026

NEELAGIRI VARTHA TELUGU DAILY

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి

# చెంపపెట్టు..!

- కాళేశ్వరం అవినీతి విచారణలో సర్కార్ విఫలం
- అవకతవకలపై ఇన్నేళ్లయినా చర్యలు లేవు
- ప్రభుత్వ వైఫల్యాన్న బయటపెట్టిన హైకోర్టు



హైదరాబాద్,ఏప్రిల్ 22(నీలగిరి వార్త.. :

కాళేశ్వరం అవినీతి విచారణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికకు సంబంధించి బుధ వారం తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని మరోసారి బట్టబయలు చేసిం దని పేర్కొన్నారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## మాజీ సీఎం వైఎస్ జగన్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

### రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు మార్పును కోరుకుంటున్నారు.. చిర్రా రవీందర్ యాదవ్..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారాస సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి తెలంగాణ ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ కలిశారు. వైఎస్ఆర్ కడప జిల్లాలోని పులివెందులలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో కూడిన చిత్రపటాన్ని అందించారు. ఫోటో ఫ్రేమ్ ను చూసి చాలా బాగుందని కితాబిచ్చారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శేరిలింగంపల్లిలో నిర్వహిస్తున్న భారాస పార్టీ కార్యక్రమాల తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. అలాగే తన సొంత ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న విధానం బాగుందని ప్రశంసలు కురిపించారు. మరోవైపు చిర్రా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నుంచి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఆశిస్తుండటంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తన మద్దతు ఉంటుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని సూచించారని తెలిపారు. పోటీకి సిద్ధంగా ఉండాలని వైఎస్ జగన్ తెలిపారని పేర్కొన్నారు. ఇరువురి మధ్య కొద్ది సేపు ఆత్మీయ సమావేశం కొనసాగగా, పలు కీలక అంశాలు చర్చించారు. అనంతరం చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో వైఎస్ జగన్ అధికారంలోకి రానున్నట్లుగా పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో విప్లవాత్మక మార్పులు జరగనున్నట్లుగా వెల్లడించారు.



## ఎంపీ పురందేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలుఉమామహేశ్వరరవు

కేంద్ర మాజీమంత్రివర్యులు, భారతీయ జనతా పార్టీ పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షురాలు , రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి కి రాజమహేంద్రవరం ఎంపీ స్వగృహం నందు బుధవారం కొవ్వూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బాదరాల ఉమామహేశ్వరరావు పుష్పగుచ్చం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో ప్రజల సమస్యలను నిరంతరం పరిష్కరిస్తున్నారని రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారనిసిద్ధాంతాలను బలపరుస్తూ, దేశాభివృద్ధి దిశగా ఎంపీ పురందేశ్వరి చూపుతున్న దృఢమైన నాయకత్వం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తోంది. బిజెపిపార్టీ బలోపేతానికి మీరు చేస్తున్న కృషి అభినందనీయం. ఆయురారోగ్యాలతో, మరింత కాలం ప్రజలకు సేవ చేస్తూ, పార్టీకి మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఉమామహేశ్వర ఆకాంక్షించారు.



# ఎంపీ పురందేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ముప్పిడి





కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పరందేశ్వరి పుట్టినరోజు సందర్భంగా రాజమహేంద్రవరం జెఎన్ రోడ్ లో వారి స్వగృహం నందు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసే గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొవ్వూరు నియోజవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు., ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి మద్దిపట్ల శివరామకృష్ణ ఆళ్ల హరిబాబు , ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి సూరపని చిన్ని , సూర్యదేవర రంజిత్ మద్దిపట్ల సురేష్ , దాయన రామకృష్ణ సుంకర సత్తిబాబు జొన్న బాలకృష్ణ పోలిశెట్టి శివ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ అడ్మిషన్ "దందా"






### మొగిలి సతీష్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ హ్యూమన్ రైట్స్


నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ లో కొన్ని ప్రవేట్ స్కూల్ లు అడ్మిషన్లు పేర్లతో తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు మొదలు పెట్టినారు. మధ్యతరగతి కుటుంబ పిల్లలు చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో సీట్లు తక్కువగా ఉండటం ద్వారా ప్రైవేట్ స్కూళ్లకు తల్లిదండ్రులు ముగ్గుచూపుతున్నారు. ప్రవేట్ కార్పొరేట్ స్కూలు వసూళ్ల పోటీ పోటీగా నడుస్తున్నాయి,"కరీంనగర్‌లో ప్రైవేట్ స్కూల్స్ అడ్మిషన్ దందా బయటపడుతోంది""డొనేషన్ల పేరిట వేలల్లో వసూళ్లు – తల్లిదండ్రులపై భారంగా మారిన అడ్మిషన్లు"కరీంనగర్‌లో మంచి ఎడ్యుకేషన్ కోసం తల్లిదండ్రులు ప్రైవేట్ స్కూల్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ డిమాండ్‌ను కొందరు స్కూల్స్ "డొనేషన్" పేరిట దోపిడీగా మారుతున్నాయి. అడ్మిషన్లకే రూ.20,000 నుంచి 1 లక్ష వరకు డొనేషన్లుఅధికారిక ఫీజులు వసూలు.. అదనంగా "స్పెషల్ ఫీజు" పేరుతో వసూళ్లు ..కొన్ని స్కూల్స్‌లో ఇంటర్వ్యూ పేరుతో ఎంపిక చేసి డబ్బులు డిమాండ్ చేయడం"సీటు కోసం 50,000 అడుగుతారు. ఇవ్వకపోతే అడ్మిషన్ లేదంటారు""ఫీజు కంటే డొనేషన్ ఎక్కువగా , మధ్యతరగతి వాళ్లకి చాలా కష్టం" మేనేజ్మెంట్ అడుగుతే కేవలం డెవలప్మెంట్ ఫీజు మాత్రమే తీసుకుంటాం""సదుపాయాల కోసం ఖర్చులు ఎక్కువ అవుతున్నాయి అంటున్నారు "చట్టపరమైన కోణం ప్రభుత్వ నిబంధనల ప్రకారం డొనేషన్లు తీసుకోవడం నిషేధం..

గైడ్‌లైన్స్ ప్రకారం పారదర్శక ఫీజు స్ట్రక్చర్ ఉండాలి. ప్రవేట్ స్కూల్లో ఫీజు నియంత్రణ చేయాలని కోరుతున్నాము.

# గ్రామ పంచాయతీ బోర్ నీటిని దుర్వినియోగం చేస్తున్న కాంట్రాక్టర్








నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం కలికోట గ్రామంలో సూరమ్మ ప్రాజెక్టు కాంట్రాక్టర్ మా గ్రామంలో ని మంచినీటిని దుర్వినియోగం చేస్తున్నాడని కథలాపూర్ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన కలికోట సర్పంచ్ రామోల్ల రమేష్ ప్రస్తుత ఎండాకాలం తీవ్ర నీటి కొరత ఉన్నందున మంచినీటిని ప్రాజెక్టు కు వాడుకోవడం పద్ధతి కాదని మా గ్రామంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఎంపీడీవో కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ప్రాజెక్టుకు సంబంధించిన కాంట్రాక్టర్ మా కలికోట గ్రామంలోని ఎవరికి తెలియకుండా నీటిని దుర్వినియోగం చేస్తున్నాడని ప్రాజెక్టుకు ఎక్కడో బోరు వాటర్ వాడుకోవాలి కానీ ఇలా గ్రామపంచాయతీ ప్రజలు త్రాగునీరుకు 6000 లీటరు నీరు సంబంధించినవి తీసుకోవడం ప్రాజెక్టు వాడుకోవడం కరెక్ట్ కాదని కాంట్రాక్టర్ వాడుతున్న వాటర్ ట్యాంక్ ని తీసుకువచ్చి గ్రామపంచాయతీ ముందు పెట్టడం జరిగిందని తెలిపారు సర్పంచ్ రమేష్ పత్రిక ముఖంగా తెలిపారు ఇట్టి కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు


# జాతీయ స్థాయిలో ఎస్సార్ విద్యార్థుల జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన ర్యాంకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాజమహేంద్రవరం, జేఈఈ మెయిన్స్ 2026 రెండో విడత ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన ఫలితాలు సాధించారు. రాజమహేంద్రవరం చెందిన విద్యార్థి చట్టాల మోహన్ స్వరూప్ ఆల్ ఇండియా స్థాయిలో 790వ ర్యాంకు సాధించి ప్రతిభను నిరూపించగా, ఎర్ర గుణ వీరబాబు 1568వ ర్యాంకు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు.

ఇక ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన మరికొంతమంది విద్యార్థులు కూడా వివిధ కేటగిరీల్లో విశిష్ట ఫలితాలు సాధించి సంస్థకు గౌరవాన్ని తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎస్సార్ విద్యాసంస్థల డైరెక్టర్ ఏ. సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, జీఎం రాజేంద్ర ప్రసాద్, డీజీఎం రమణ, రాజమండ్రి జోనల్ ఇన్‌చార్జ్ మురళీధర్ విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు.విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ విజయంతో ఎస్సార్ విద్యాసంస్థలు తమ విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించుకొని రాజమహేంద్రవరం ప్రాంతంలో అగ్రస్థానంలో నిలిచాయి.






# ఎంపీ పురందేశ్వరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకులు తు.గో. జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తో కలసి కొవ్వూరు నియోజకవర్గ సీనియర్ జనసేన నాయుకులు అచ్యుత రాయుడు, పెనకనమెట్ట ఎంపీటీసీ పసలపూడి తాతారావు బుధవారం ఎంపీ పురందేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ఎంపీ పురందేశ్వరికి పుష్పగుచ్ఛం అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొవ్వూరునియోజకవర్గ విశేషాలు అడిగి తెల్సుకోవడం జరిగింది, పవన్ కళ్యాణ్ ఆరోగ్యం గూర్చి కూడా వాకబు చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారని జనసేన నాయకులు తెలియజేశారు.



# భూమిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## మదర్ హ్యూమన్ యూత్ సొసైటీ

## పిట్టల రాజ్ కుమార్.

**నీలగిరి వార్త:**

ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా ఈ రోజు మదర్ హ్యూమన్ యూత్ సొసైటీ పిట్టల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మార్కండే కాలనీలోని భాను మల్టీమీడియా ఇన్స్టిట్యూట్‌లో పర్యా వరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కొమురయ్య హాజరై, మాట్లాడుతూ ప్రకృతి సంరక్షణ, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భూమిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాల కోసం ప్రకృతిని సంరక్షించాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు.ఈ కార్యక్రమం భాను మల్టీమీడియా ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ హక్కీం , ఫ్యాకల్టీ సభ్యులు చిరంజీవి, వెన్నెల , విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# మెరుగైన సేవలు కొరకు స్మార్ట్ ఫోన్ పంపిణీ ఎమ్మెల్యే ముప్పిడి





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వ పథకాలు అమలను మరింత పారదర్శంగా వేగంగా చేయడానికి స్మార్ట్ ఫోన్లు 5జి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర అన్నారు

కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా కొవ్వూరు మండలం తాళ్లపూడి చాగల్లు మండలాలకి చెందిన వివోఏ లకు స్మార్ట్ ఫోన్స్ ఉచితంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి బుధవారం వివో ఎల్ కు అందజేశారు కొవ్వూరు మండలం 52, చాగల్లు 44, తాళ్ళపూడి 36 మంది కి మొత్తం132 స్మార్ట్ ఫోన్లలను వివోఏ లకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వివో మహిళలకు 5జి స్మార్ట్ ఫోన్స్ అందించడం అనేది సాధారణ కార్యక్రమం కాదు... ఇది ఒక డిజిటల్ విప్లవానికి నాంది. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి వల్లే ఈ రోజు గ్రామ స్థాయి వరకు టెక్నాలజీ చేరుతోంది. గ్రామాలలో సేవలు అందించే వివోఏ లు ఇప్పుడు మరింత వేగంగా, సమర్థవంతంగా ప్రజలకు సేవ చేయగలుగుతారు. ఈ 5జి మొబైల్ ఫోన్స్ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి త్వరగా చేరేలా మీరు కీలక పాత్ర పోషించాలి. ఈ ఫోన్స్ మీ చేతుల్లో ఉండటం అంటే కేవలం కమ్యూనికేషన్ కోసం కాదు... ఇది బాధ్యత. ప్రతి కుటుంబం సమస్యను వెంటనే గుర్తించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే శక్తి మీకు వచ్చింది. పేదరిక నిర్మూలనలో మీరు ముందుండాలి, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తుంది. ఈ కార్యక్రమం కూడా అదే దిశగా మరో అడుగు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనన్నారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ మద్దిపట్ల శివరామ కృష్ణ , ఆళ్ళ హరిబాబు , ఏఎంసి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ , దాయన రామకృష్ణ , కాకర్ల నారాయుడు సూరపని చిన్ని మద్దిపట్ల సురేష్ కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు తాళ్లపూడి మండల నాయకులు సిద్దా దుర్గా ప్రసాద్ ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ జి. స్వామి కొవ్వూరు మండల ఏపిఎం విజయ నిర్మల తాళ్లపూడి మండల ఏపీఎం మంగయ్యమ్మ మూడు మండలాల వివోఏలు సీసీలు వెలుగు సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు

**మంత్రాలయం, ఏప్రిల్ 22 (నీలగిరి వార్త)**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి ఉండి లెక్కింపు శ్రీ మఠం మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఏప్రిల్ నెల 22 రోజులు గాను కరెన్సీ 3,15,62,354 రూ.కాయిన్స్,10,34,500.రూ మొత్తం అమౌంట్ 3,25,96854.రూబంగారు,47 గ్రాములు,వెండి,592 గ్రాములు వచ్చినట్లు శ్రీ మఠం మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# దండేపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రం ప్రారంభం - రైతులకు కొత్త ఆశలు

దండేపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రం ఈరోజు ఘనంగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోలిపెల్లి సంపత్ ఉప సర్పంచ్ శనిగర సందీప్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు సంతాజీ మండల కాంగ్రెస్ నాయకుడు ఇంద్రసేనారెడ్డి బ్యాంకు అధ్యక్షుడు శ్రీపతి రవీందర్ పాల్గొన్నారు అలాగే గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎంపీడీవో ఐకెపి ఏపీఎం కవిత సమన్వయకర్త శ్రీనివాస్ కార్యదర్శి అఖిల హాజరయ్యారు వార్డ్ సభ్యులు కట్కూరి బాబు జన్ను సాయి గ్రామ సంఘం అధ్యక్షురాలు పామెర కవిత కుక్కముడి ప్రమీల ఐకెపి కమిటీ సభ్యులు శారద విజయ యశోద రమాదేవి లక్ష్మి వీవోఏలు మండా సులోచన పోరండ్ల రమాదేవి మండ లలిత హమాలీ సంఘం అధ్యక్షుడు కృష్ణంరాజు రాజయ్య ఎం శంకర్ పాల్గొన్నారు ఈ ఐకెపి కేంద్రం ప్రారంభంతో గ్రామంలోని రైతులకు మార్కెటింగ్ ఆర్థిక సాయం స్వయం ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయి రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఉత్పత్తులకు సరైన ధర పొందాలని స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని నాయకులు పిలుపునిచ్చారు గ్రామ అభివృద్ధికి ఐకెపి కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యక్రమంలో స్పష్టం చేశారు





# ఘనంగా సోగనూరు గ్రామంలో ఎంపీపీ ఎస్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం.

**ఎమ్మిగనూరు ఏప్రిల్22 నీలగిరి వార్త**

ఎమ్మిగనూరు మండల పరిధిలో గలసోగనూరు గ్రామంలో ఎంపీపీఎస్ స్కూల్ నందు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యొక్క స్కూల్ వార్షికోత్సవ సభను ఉద్దేశించి స్కూల్ హెచ్ఎం నాగభూషణం స్కూల్ చైర్మన్ ఎస్ తిమ్మన్న లు మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం అనేది విద్యార్థుల ప్రతిభను ప్రసాదించడానికి పాఠశాల విజయాలను వేడుక చేసుకోవడానికి అలాగే సాంస్కృతిక వేడుకలు నృత్యాలు వేషధారణలో ఆటలు పోటీలు జరుపుకొని విద్యార్థులను ఉత్సాహపరచడం జరిగింది అన్నారు ఇలాంటి వార్షికోత్సవాలు ముందు ముందు జరుపుకునే పిల్లలను ప్రోత్సహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ రామకృష్ణ గారు ఓబులేష్ గారు లక్ష్మి టీచర్ గారు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.




# దండేపల్లి పాఠశాలలో పదవీ విరమణ మహోత్సవం ఘనంగా నిర్వహణ

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గండె శ్రీధర్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజాప్రతినిధులు కలిసి సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోలిపెల్లి సంపత్ మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మనోహర్ నాయక్ భీమదేవరపల్లి మండల విద్యాశాఖ అధికారి సునీత రాణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె రమేష్ బాబు హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రమేష్ బాబు మాట్లాడుతూ శ్రీధర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మనోహర్ నాయక్ మాట్లాడుతూ తన సేవా కాలంలో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగేలా కృషి చేశారని ప్రశంసించారు గ్రామ సర్పంచ్ గోలిపెల్లి సంపత్ మాట్లాడుతూ శ్రీధర్ వంటి ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శమని తమ సేవా కాలంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ విలువలు లక్ష్యసాధన పట్ల అంకితభావం పెంపొందించడం ద్వారా గ్రామ అభివృద్ధికి పునాది వేశారని తెలిపారు పాఠశాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు భవిష్యత్తులో కూడా ఆయన మార్గదర్శనం సమాజానికి అవసరమని ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్థులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# ఆర్టీసీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలి

## - రవికుమార్ యాదవ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ఆర్టీసీ కార్మికుల తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించాలని హెచ్‌సీయూ డిపో, మియాపూర్ డిపో ల వద్ద గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సంపూర్ణ మద్దతు తెలియచేసారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు యూనియన్లను పునరుద్ధరించాలని, 2021, 2025 వేతన సవరణ, 2017 పీఆర్సీ బకాయిలు, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సహా అన్ని సమస్యలను ఈ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తున్న కార్మికులను గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఎన్నికలకు ముందు ఆర్టీసీ కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక వారి డిమాండ్లను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు సాధించుకునేందుకు చేస్తున్న పోరాటానికి.. ఆర్టీసీ కార్మికుల పక్షాన భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియచేసారు. ఇకనైనా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లేష్, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాము, రాఘవేంద్ర,దరగయ్య, సుభాష్ గౌడ్, శ్రీనివాస్, రాజాబాబు మొదలగు వారు పాల్గొన్నారు.



# సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని కలిసిన కూన శ్రీశైలం గౌడ్





**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని వల్లభాయ్ పటేల్ నగర్ కాలనీ మరియు అంబేద్కర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న ఇంటి నిర్మాణ పన్నులు, జరిమానాల గురించి ఈరోజు సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని కలిసి సమస్య వివరించడం జరిగింది.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్లోని వల్లభాయ్ పటేల్ నగర్ కాలనీ మరియు అంబేద్కర్ నగర్ వాసులు ఎదుర్కొంటున్న అక్రమ ఇళ్ల నిర్మాణాలు అంటూ మున్సిపల్ సిబ్బంది జారీ చేస్తున్న జరిమానాల గురించి ఈరోజు మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో వారు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన (ఐఏఎస్) దృష్టికి తీసుకెళ్లారు, వారు గత 30 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న ఇళ్లకు అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇవి అక్రమ ఇళ్ల నిర్మాణాలు అంటూ వారు మున్సిపల్ సిబ్బంది విధిస్తున్న జరిమానాలను తక్షణమే ఉపసంహరించి న్యాయం చేయాలని కమిషనర్ మేడం కి విన్నవించారు.వారి సమస్యలు పూర్తిగా విన్న సైబరాబాద్ కమిషనర్ సృజన జరిమానాలు వేసిన సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్యను పూర్తిస్థాయి లో పరిష్కరిస్తానని తెలియజేశారు.అదేవిధంగా కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని ఆరు సర్కిలలో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించి సమగ్ర వివరాలను సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ గారికి అందజేశారు, ఈ పనులు ప్రభుత్వం నుండి మంజూరైనప్పటికీ ప్రస్తుతం కొన్ని టెండర్ ప్రక్రియలో ఆగిపోవడం జరిగిందని వాటిని వేగవంతం చేసి పనులు ప్రారంభించాలని కమిషనర్ గారిని కోరారు, కమిషనర్ తో పాటు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ సైతం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగం పాండు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, మోటే శ్రీనివాస యాదవ్ అరువ వెంకట్,సాయికిరణ్, గోపాల్ రెడ్డి గుమస్తా మధుసూదన్ మరియు వల్లభాయ్ పటేల్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామ్ రెడ్డి, మరియు సభ్యులు ఎన్ వి రెడ్డి, కృష్ణ, రాము, బుచ్చిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, లక్ష్మారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాణిక్య రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నమాచార్య జయంతి వేడుకలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**


బుధవారం రోజు శ్రీ శంకరాచార్య జయంతి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమంను మియాపూర్ డివిజన్ హేమదుర్గా హైట్స్ నుంచి ప్రారంభమై భజనలు , కీర్తనలతో మియాపూర్ విలేజ్ మీదగా ఎస్ ఆర్ ఎస్టేట్స్ లోని శ్రీ సీతారామాంజనేయ ఆలయం వద్దకి చేరి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇట్టి ధార్మిక కార్యక్రమంలో పలు కాలనీలకి చెందిన భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ మధుర మీనాక్షి అమ్మవారు మరియు వీరభద్ర స్వామివారి దేవాలయని దర్శించుకున్నా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో రొడా మేస్త్రి నగర్ డివిజన్ లో మధుర మీనాక్షి అమ్మవారి బోనాల మహోత్సవ సందర్భంగా ఈరోజు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ మధుర మీనాక్షి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి ఆ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు..



# ఘనంగా కొమిరిశెట్టి సాయిబాబా జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఆహ్లాదకర వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యుడు రాగం జంగయ్య యాదవ్, నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగం హరిశంకర్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు సాయిబాబా కి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ప్రజల అభ్యున్నతికి సాయిబాబా చేసిన కృషి ప్రశంసనీయం అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగండ్ల డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజు ముదిరాజ్, పరమేశ్, భీమ్రాజ్, వెంకట్ రెడ్డి, రవికుమార్, బాలకృష్ణ, నారాయణ, కృష్ణరావు, చెన్నంరాజు, యాదగిరి, సురేష్, బిక్షపతి, శ్రీనివాస్, హనుమంతు, అశోక్, అరుణ్, మారుతి, అంజి, నర్సి, సతీష్, నర్సింహ, శేఖర్, మహేష్, మోహన్, రాజు, వీరయ్య నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు సాయిబాబా గారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యకరమైన జీవితం కోరుకుంటూ, భవిష్యత్తులో కూడా ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో అన్నదానం మరియు స్నేహపూర్వక సమావేశం నిర్వహించబడింది.



# మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో సి ఎం సి క్లీన్ స్వీప్ కార్యక్రమం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

సైబర్‌బాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, ఎం.ఎ నగర్ కాలనీల లో నిర్వహించిన సైబర్‌బాద్ క్లీన్ స్వీప్ డ్రైవ్ లో భాగంగా మియాపూర్ డిప్యూటీ కమిషనర్ శశిరేఖ , తాజ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సి ఎం సి అధికారులు, జలమండలి అధికారులు మరియు కాలనీ వాసుల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ . కాలనీలలో క్లీన్ గా ఉంచాలనే ఉద్దేశంతో కాలనీలలో నివసించే ప్రతీ ఒక్కరూ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మోహన్ ముదిరాజ్, గంగాధర్, వినోద్, చిన్నా, వెంకటేష్, శివ తదితరులు పాల్గొన్నారు.




# హైకోర్ట్ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రపూరిత రాజకీయాలకు చెంపపెట్టు.





## చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు నిర్వహించుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

పీసీ ఘోష్ కమిషన్ నివేదిక పూర్తిగా తప్పని హైకోర్ట్ కొట్టివేయడంతో కుత్బుల్లాపూర్ లోని బిఆర్ఎస్ శ్రేణులు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలను నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అన్నీ రంగాలలో అడుగడుగున వివక్షకు గురై ఎడారిగా మారిన తెలంగాణ ప్రాంతాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యాశ్యామలం చేసిన మహా నేత బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర సాధకులు పెద్దలు కేసీఆర్ అని అన్నారు. కాళేశ్వరంతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యాశ్యామలం చేసి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కేసీఆర్ ని అవమానించేందుకు, అబాసుపాలు చేసేందుకు నేటి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పీసీ ఘోష్ కమిషన్ పేరుతో దొంగ కమిషన్లను వేసి పెద్దలు కెసిఆర్ ని, హరీష్ రావు ని మరియు అధికారులను ఇబ్బందులకు గురిచేయడం తప్పా ఆ నివేదికలో ఎటువంటి వాస్తవం లేదు.ఇదే విషయాన్ని పదే, పదే మా పార్టీ నాయకులు స్పష్టం చేశారని, ఇదే విషయాన్ని నేడు హైకోర్ట్ కూడా తమ తీర్పుతో స్పష్టం చేసిందని, ఈ తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వ కక్ష్య పూరిత రాజకీయాలకు చెంపపెట్టన్నారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ల పేరుతో చిల్లర రాజకీయాలు చేయడం మానుకొని ఇకనైనా ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి పై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు శుభవార్త -- డి.ఎల్.ఇ.డి కోర్సుకు నేరుగా దరఖాస్తులు ఆహ్వానం

**నీలగిరి వార్త.**



భద్రాచలం ఐటిడిఏ ఆధ్వర్యంలో 2026-28 విద్యా సంవత్సరానికి గాను గిరిజన అభ్యర్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక డి.ఎల్.ఇ.డి కళాశాలలో ప్రవేశాల కోసం నేరుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఉపాధ్యాల మెరిట్ ఆధారంగానే ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మహిళలు మరియు ప్రత్యేక కేటగిరీలకు రిజర్వేషన్లు అమలులో ఉంటాయని చెప్పారు.ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పూర్తి మెరిట్ ఆధారంగా ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు.దరఖాస్తులు మరియు ప్రాస్పెక్టస్ ఉచితంగా అందుబాటులో ఉంటాయ084543, 8309972776 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు..

## సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని సూర్యాపేట ఆర్టిసి డిపో ముందు సమ్మెలో పాల్గొన్న కార్మికులనుద్దేశించి సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. 32 డిమాండ్స్ తో సమ్మెకు దిగిన కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని మీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మెను కొనసాగించాలని కోరారు. గత ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. కార్మికుల డిమాండ్స్ న్యాయబద్ధమైనవని, వీటిని పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్టీసీని పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్టీసీ ఉద్యోగులు 53 రోజులు సమ్మె చేశారని వారి డిమాండ్లను పరిష్కరించకపోగా కెసిఆర్ అహంకార పూరితమైన నిర్ణయాన్ని తీసుకొని కార్మికులను కొందరిని తీసివేయడం కూడా జరిగిందన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పులు చేయకుండా వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్మికులు సమ్మె చేస్తుంటే పోటీగా బస్సులు నడిపించడం మంచిది కాదన్నారు. జేబీఎం బస్సులను కూడా ప్రభుత్వమే కొని ఆర్టీసీలో విలీనం చేయాలని కోరారు. ప్రభుత్వం పంతాలకు పోకుండా ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్టీసీ నాయకులు సేవ్య, నాయకులు ఎండి పాషా, ఎడెల్లి శ్రీకాంత్, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత యోగ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

వేసవికాలంలో విద్యార్థిని విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడ పాపిరెడ్డి , శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో గల సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో విద్యార్థులకు మేధో శక్తి పెంపొందించుటకు ఈ యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సేవాసమితి సహకారంతో ఈనెల 26 ఆదివారం నుండి మే నెల 10 ఆదివారం వరకు 15 రోజులపాటు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉదయం 7 గంటల నుండి 8 గంటలకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ పరిసరాల విద్యార్థులు ఉచితంగా నిర్వహించే ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ వాసవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ యోగా సాధకులు గోదల మల్లారెడ్డి, వల్కి లింగయ్య, బాలకృష్ణ, కొండ్లె కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




# చేనేత పై ప్రభుత్వం చిన్న చూపు

## మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం

**గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 22 :**



గ్రామీణ ప్రాంత జీవన విధానంలో వ్యవసాయ రంగం తర్వాత ప్రధానమైన జీవనోపాధి చేనేత రంగంపై ఆధారపడి బతుకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్లో 200 కోట్లు ప్రకటిస్తే ఉద్యోగుల జీతభత్యాలకే తప్ప చేనేత కార్మికులకు ఒరిగిందేమీ లేదని మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు చేనేత కార్మికుల సహకార సంఘాల పరిశ్రమ పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూపడం తగదన్నారు. చేనేత సహకార సంఘాలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమన్నారు. చేనేత సహకార సంఘాల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం టెస్కో ద్వారా 150 కోట్లు కేటాయించి చేనేత ద్వారా విద్యార్థులకు యూనిఫాం బట్టలకు టెండర్లు ఇచ్చింది, ఇపుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లను రద్దు చేస్తూ ప్రవేటుపరం చేయడాన్ని వ్యతిరేకించారు. టెస్కో ద్వారానే విద్యార్థులకు బట్టలు కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత భరోసా పథకం కేవలం అవగాహన సదస్సులకే తప్ప అమలు లేదన్నారు.వడ్డీ మాఫీ, త్రిఫ్ట్ భరోసా, చేనేత పథకాలకు 1000 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం కళ్ళుతెరిచి సహకార సంఘాల నుంచి బట్టలు కొనుగోలు చేసి కార్మికుల కు పని కల్పించాలని కోరారు.వృత్తి లో కొనసాగుతున్న కార్మికుల కు జియో ట్యాగ్ వేయాలని, బడ్జెట్ ను రిలీజ్ చేసి చేనేత పరిశ్రమను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చేనేతలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో పున్న కిషోర్, చిలుకూరి ఆంజయ్య, నారని జగన్,చేరుపల్లి కృష్ణ,నెలశీటి వెంకటేశం,చేరుపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.
?

# జస్టిస్ పిసీ ఘోష్ కమిషన్ పై హైకోర్టు తీర్పుతో న్యాయం గెలిచింది

22

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రలకు హైకోర్టు తీర్పే సరైన సమాధానం**

**బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు సుంకరి అజయ్ కుమార్**

**కమిషన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యాన్ని దెబ్బ తీయాలనే రేవంత్ ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టిన హైకోర్టు తీర్పు**

**బిఆర్ఎస్ పార్టీజిల్లానాయకులు కందిబండ సత్యనారాయణ**

**రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు క్షమాపణలు చెప్పాలి**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తొగరు రమేష్**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్**

మునగాల:తెలంగాణరాష్ట్ర వరదప్రదాయినిగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుని నిర్మాణం చేసిన నాటి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి నీటిపారుదల శాఖమంత్రి హరీష్ రావులపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో రకాల కుట్రలు కుతంత్రాలు చేస్తూ అవినీతి ఆరోపణలతో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ని నియమించి, కమిషన్ రిపోర్టు సహాయంతో సిబిఐ విచారణకు ఆదేశించి నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్ రావులను జైలుకు పంపాలన ఏకైక ఉద్దేశంతో తన అధికారాన్ని ఉపయోగించి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్ర కోణాన్ని నేడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు న్యాయపరంగా విచారించి పీసీ ఘోష్ కమిషన్ విచారణ నివేదిక ప్రాథమిక సూత్రాలను అనుసరించలేదని, ఈ కమిషన్ నివేదికతో నాటి ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవడం న్యాయ సూత్రాలకు విరుద్ధమని కావున తక్షణమే పిసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారాలతో ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పిసీ ఘోష్ కమిషన్ ఎలాంటి నిబంధనలు పాటించలేదని తద్వారా కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా నాటి ముఖ్యమంత్రి కెసిఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్వరరావు, మరియు ప్రభుత్వ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వీలులేదని హైకోర్టు తీర్పునివ్వడంతో కెసిఆర్, హరీష్ రావు పై గత రెండున్నరెండ్లుగా రేవంత్ రెడ్డి




ప్రభుత్వం కక్ష సాధింపుతో చేస్తున్న కుట్ర కోణాన్ని న్యాయస్థానం పటాపంచలు చేసిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలను పక్కనపెట్టి హుందాగా పరిపాలన చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో వరద ప్రధాయినిగా పేరుగాంచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న అసత్య ఆరోపణలను వెనక్కు తీసుకొని తక్షణమే ప్రాజెక్టునందు ధ్వంసం అయిన రెండు పిల్లర్లకు మరమతులు నిర్వహించి రాష్ట్ర ప్రజలకు సాగునీళ్లు, తాగునీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు, తమపార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై, హరీష్ రావు పై కావాలని ప్రస్తుత ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎన్ని రకాలుగా దాడి చేసిన చివరికి న్యాయమే గెలిచిందన్నారు, నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి లక్షల ఎకరాలకు సాగునీళు, వేలాది గ్రామాలకు తాగునీరు అందించిన కేసీఆర్ హరీష్ రావు అంకుటితో దీక్షతోనే దేశంలోనే వరి ధాన్యం పండించిన ప్రథమ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం రికార్డు సాధించిన విషయాన్ని విస్మరించిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంతో పాటు న్యాయస్థానంలో కూడా ఎదురు దెబ్బ తప్ప లేదన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ హరీష్ రావు లు పడిన కష్టానికి మరియు ఓటుకు నోటు కేసు దొంగ రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆరోపణలపై నేడు న్యాయస్థానంలో కడిగిన ముత్యంలో కేసీఆర్, హరీష్ రావులు ప్రజాక్షేత్రంలో నిలవడం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని ఆయన తెలిపారు, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి తక్షణమే కెసిఆర్ కు హరీష్ రావు లకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఉపాధిహామీచట్టం కూలీలకు వరంలాంటిది" జి రాంజీ పథకం కూలీలకు వ్యతిరేకమైనది"జి రామ్ జి రద్దుకై ఉద్యమిద్దాం ములకలపల్లి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 22**

మునగాల:మాత్మగాంధీజాతీయ ఉపాధి హామీచట్టం వరం లాంటిదని ఈ చట్టం పేదలకు మేలు చేస్తుందని మోడీ ఇటీవల తీసుకొచ్చిన జి రామ్ జి పథకం కూలీల కళ్ళల్లో మట్టి కొట్టే విధంగా ఉందని జి రాంజీ రద్దుకై కూలీలందరూ ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లిరాములు పిలుపునిచ్చారు బుధవారం మండల కేంద్రంలో సుందరయ్య భవనంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల మూడోవ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టం కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చిందని గుర్తు చేశారు మోడీ సర్కార్ వచ్చిన తర్వాత జిరాంజీ పథకాన్ని తీసుకొచ్చి పేదలకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు ఈ పథకంలో కొత్త కొత్త అంశాలు చెప్పించి పేదలకు పనులు లేకుండా చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో రెండు పూటల ఫోటో సిస్టం వల్ల కూలీలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు క్షేత్రస్థాయిలో పని ప్రదేశంలో సిగ్నల్ వ్యవస్థ సరిగా లేక వ్యవసాయ కూలీల ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకొని వ్యవసాయ కూలీలకు చేతినిండా పని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు గత సంవత్సరానికి పోల్చుకుంటే జిల్లాలో పనుల సంఖ్య తగ్గుతుందని ఇది అధికారుల నిర్లక్ష్యమే కారణమని వారు తెలిపారు రానున్న కాలంలో ఉపాధి మీద జరిగే పోరాటంలో ప్రజలందరూ భాగస్వామిగాలని పిలుపునిచ్చారు యొక్క



మహాసభలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బురి శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపంగు జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీసభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి నాయకులు రామదాస్ మండల కమిటీ సభ్యులు ములకలపల్లి సైదులు కిన్నెర వెంకన్న తుమ్మ సతీష్ కొలిశెట్టి నాగయ్య రావులపెంట వెంకన్న అమర గాని కనకయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం నూతన కమిటీ 17 మందితో ఎన్నుకోవడం జరిగింది మండల నూతనఅధ్యక్ష కార్యదర్శులుగా అధ్యక్షులుగా బచ్చలకూరి రామదాస్, ప్రధాన కార్యదర్శి సోమపంగు జానయ్య, ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

# చేనేత పై ప్రభుత్వం చిన్న చూపు

**మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం**

**గట్టుపల్,నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 22 :**

గ్రామీణ ప్రాంత జీవన విధానంలో వ్యవసాయ రంగం తర్వాత ప్రధానమైన జీవనోపాధి చేనేత రంగంపై ఆధారపడి బతుకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్లో 200 కోట్లు ప్రకటిస్తే ఉద్యోగుల జీతభత్యాలకే తప్ప చేనేత కార్మికులకు ఒరిగిందేమీ లేదని మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం అన్నారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు చేనేత కార్మికుల సహకార సంఘాల పరిశ్రమ పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూపడం తగదన్నారు. చేనేత సహకార సంఘాలకు గత 13 సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడం దురదృష్టకరమన్నారు. చేనేత సహకార సంఘాల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం టెస్కో ద్వారా 150 కోట్లు కేటాయించి చేనేత ద్వారా విద్యార్థులకు యూనిఫాం బట్టలకు టెండర్లు ఇచ్చింది, ఇపుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లను రద్దు చేస్తూ ప్రవేటుపరం చేయడాన్ని వ్యతిరేకించారు. టెస్కో ద్వారానే విద్యార్థులకు బట్టలు కొనుగోలు చేయాలని అన్నారు. చేనేత భరోసా పథకం కేవలం అవగాహన సదస్సులకే తప్ప అమలు లేదన్నారు.వడ్డీ మాఫీ, త్రిఫ్ట్ భరోసా, చేనేత పథకాలకు 1000 కోట్లు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం



కళ్ళుతెరిచి సహకార సంఘాల నుంచి బట్టలు కొనుగోలు చేసి కార్మికుల కు పని కల్పించాలని కోరారు.వృత్తి లో కొనసాగుతున్న కార్మికుల కు జియో ట్యాగ్ వేయాలని, బడ్జెట్ ను రిలీజ్ చేసి చేనేత పరిశ్రమను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. చేనేతలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో పున్న కిషోర్, చిలుకూరి ఆంజయ్య, నారని జగన్,చేరుపల్లి కృష్ణ,నెలశీటి వెంకటేశం,చేరుపల్లి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం

- గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలి.
- మహిళల, పిల్లల పట్ల వేదింపులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు.
- రోడ్లపై వాహనాలు నిదానంగా, జాగ్రత్తగా నడపాలి.

కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 22**





మునగాల:ప్రజలకు చట్టాల గురించి వివరించడం శాంతి యుత సమాజం కోసం, శాంతియుత గ్రామం కోసం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు మునగాల పోలీసులు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది.పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో మునగాల పోలీసులు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి హాజరై చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రజలు అందరు కలిసిమెలిసి ఉండాలి, సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలి, జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుంది అని డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారు, జాగ్రత్తగా వాహనాలు నడపాలి, ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించాలి, పెద్ద వాహనాల్లో సీట్ బెల్ట్ పెట్టుకోవాలి అని డిఎస్పీ అన్నారు. చదువు విలువను గుర్తించాలి, యువత, విద్యార్థులు ప్రతి ఒక్కరూ లక్ష్యంతో చదువుకోవాలి ఉన్నత స్థాయికి ఎదగాలి, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి అన్నారు. తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయి అనేది చట్టం రూపొందించారు, చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో, క్షణిక అందంకోసం తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. తగాదాలు, గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారు, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దు, మీరు డ్రగ్స్ కేసులో, ఇతర డిజిటల్ కేసులో చిక్కుకున్నారు అని జదీ×, జ×ణ పోలీస్ అధికారులం మాట్లాడుతున్నాను మిమ్ములను అరెస్టు చేస్తాము అని బయపెడతారు, కేసు నుండి తప్పిస్తం డబ్బులు కట్టాలి అంటారు భయపడి డబ్బులు కట్టవద్దు డిజిటల్ అరెస్టు అనేది అబద్ధం అన్నారు. నేరాల్లో చిక్కుకోవడం వల్ల యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో విదేశాలకు వెళ్లే విషయంలో పై చదువుల విషయంలో సమస్యలు వస్తాయి. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిర్లక్ష్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు కోగొట్టుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది అన్నారు. జాగ్రత్తగా ఉండాలి చట్టానికి లోబడి ఉండాలి, సమస్యలు వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలి, పోలీసులను, అధికారులను ఆశ్రయించాలి, చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుంది అన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి, బైండోవర్ చేస్తాము, షీట్ నమోదు చేస్తాము అన్నారు.సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారు సామాజిక అంశాల పట్ల ఆట పాటలతో అవగాహన కల్పించారు.

# సికింద్రాబాద్ డివిజన్ నూతన సీనియర్ మేనేజర్ కు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

సికింద్రాబాద్ డివిజన్లోని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సీనియర్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహూ కు భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంఘ్ ఆహ్వానం పలికింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ లోని వివిధ బ్రాంచ్ ల నుండి వచ్చిన నాయకులు మరియు జోనల్ ఆల్ ఇండియా నాయకులు నూతనంగా విచ్చేసిన సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజన్ మేనేజర్ ప్రభాత్ కుమార్ సాహు కు కలిసి ఆహ్వానిస్తూ శాలువతో మరియు భగవద్గీత పుస్తకాన్ని అందించి సత్కరించడం జరిగింది. ఇందులో దాదాపు 40 పై చిలుకు నాయకులు పాల్గొనడం జరిగింది. భారతీయ మజ్దూర్ సంఘ్ ( బి ఎం ఎస్) సికింద్రాబాద్ డివిజన్ సమావేశంభారతీయ మజ్దూర్ సంఘ్ ( బిఎంఎస్) సికింద్రాబాద్ డివిజన్ మొట్టమొదటి సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయ అధ్యక్షులు మల్లేశం అధ్యక్షతన తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి రామ్మోహన్ , బియాజ్ ఆల్ ఇండియా నాయకులు జగదీష్ కుమార్, ఫణీంద్ర కుమార్, సత్యనారాయణ రెడ్డి తో పాటు సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కోశాధికారి ఉపేందర్ ,మరియు డివిజన్ అధ్యక్షులు కాయితి బుచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి కదిరి లక్ష్మారెడ్డి (కామారెడ్డి) కోశాధికారి పి లక్ష్మణ్ వివిధ డివిజన్ నాయకులు బ్రాంచ్ నాయకులు



పాల్గొని తమ సందేశాలను వినిపించారు. బియాజ్ తరపున కాయితి బుచ్చిరెడ్డి ఆల్ ఇండియా అధ్యక్షులు మల్లేశం కి తమ ఏజెంట్ల కొరకు ఈఎస్ఐ ఈసీఎఫ్ తదితర సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం జీవిత బీమా సంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి అందించాలని తెలిపారు.

# దేవరకొండ అభివృద్ధిలో మరో మైలురాయి: నూతన రోడ్డు ప్రారంభంపై హర్షం





## ఎమ్మెల్యేను సన్మానించిన స్వర్ణకార సంఘం

## మున్సిపల్ ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించిన స్వర్ణకార సంఘం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణ అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. పట్టణంలో నూతన రోడ్డు నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడంతో స్థానిక ప్రజలు, వ్యాపార వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ మరియు కౌన్సిలర్లను స్వర్ణకార సంఘం సభ్యులు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. పట్టణ అభివృద్ధిపై వారు చూపుతున్న శ్రద్ధ, ప్రజా సౌకర్యాల కోసం తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలు ప్రశంసనీయమని సభ కొనియాడింది.సిరిగద్దె విఠలాచారి (సంఘ అధ్యక్షులు) మాట్లాడుతూ...రోడ్లు అనేవి అభివృద్ధికి అద్దం పడతాయి. మెరుగైన రహదారులు ఉన్నప్పుడే వ్యాపారం, రవాణా వృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ఈ నూతన రోడ్డు నిర్మాణం దేవరకొండ పట్టణానికి కొత్త ఊపిరిని ఇచ్చింది.కార్యదర్శి కాసుల వెంకటాచారి, కోశాధికారి కూరెళ కృష్ణాచారి మాట్లాడుతూ.. భవిష్యత్తులో జరిగే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి తమ సంఘం తరపున పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు.ఈ అభినందన సభలో సంఘ భవన అధ్యక్షులు చేపూరి జగన్ చారి, గౌరవ అధ్యక్షులు మోర భీష్మ చారి, సహాయ కార్యదర్శి కొండోజు శ్రీనివాస చారితో పాటు సభ్యులు బ్రహ్మాచారి, మహేశ్వరం, నరసింహ చారి, వెంకటరమణాచారి, రామకృష్ణ చారి, చేపూరి ప్రశాంత్, గౌరోజు బ్రహ్మాచారి, చల్లటి భాస్కర చారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అభివృద్ధి అనేది మాటల్లో కాదు... ప్రజల జీవనంలో కనిపించాలి. ఒక మంచి రహదారి వేయడం అనేది కేవలం నిర్మాణం కాదు, అది ప్రజల భవిష్యత్తుకు వేసిన బలమైన పునాది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమిషనర్ పూర్ణచందర్, ఏఈ రాజు, వైస్ చైర్మన్ మొహమ్మద్ నజీర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, వార్డు కౌన్సిలర్స్ ఎండి యూనుస్, హనుమంతు సాయి చంద్ర గౌడ్, కేతావత్అజయ్ చంద్ర, అంకులమ్మ మహమ్మద్ రైస్, గాజుల మురళి, సుకన్య సేవ్య, నవీన్ గుద్దేటి మాధవి సత్యం, అంకురి సుమలత రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రి కార్మిక సంఘం భవన శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## తాపీ మేస్త్రి కార్మికులకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే

## ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించిన తాపీ మేస్త్రి సంఘం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలో కార్మికుల సంక్షేమానికి మరొక ముఖ్యమైన అడుగు పడింది. తాపీ మేస్త్రి కార్మికుల కోసం నిర్మించనున్న "జై శ్రీరామ్ భవనం"కు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శంకుస్థాపన చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం దేవరకొండలోని బంజారా భవనం పక్కన నిర్మించ తలపెట్టిన ఈ సంఘ భవన నిర్మాణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో తాపీ కార్మికులకు సంఘ భవనం నిర్మిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నానని తెలిపారు. కార్మికుల అభివృద్ధి, వారి సామాజిక మరియు ఆర్థిక స్థితిగతుల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ భవనం ద్వారా తాపీ మేస్త్రి కార్మికులకు ఒక స్థిరమైన వేదిక లభిస్తుందని, వారి సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు సులభంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.ఇంకా, ఈ భవన నిర్మాణం కోసం తన ఎమ్మెల్యే నిధుల నుంచి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించడం కార్మికుల్లో ఆనందాన్ని కలిగించింది. "కార్మికుల చెమటతోనే సమాజం ముందుకు సాగుతుంది. వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం మన బాధ్యత" అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా శాలువాలతో సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సంఘ నాయకులు మాట్లాడుతూ, తమ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని అభినందించారు.
ఈ శంకుస్థాపన కార్యక్రమం దేవరకొండ పట్టణంలో కార్మికుల ఐక్యతను, అభివృద్ధి పట్ల వారి ఆశలను ప్రతిబింబిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికింది. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ కార్మికుల సమ్మెలో మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకోవాలి


## -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్

**నీలగిరి వార్త ఏప్రిల్ 22:**

ఆర్టీసీ కార్మికుల సమ్మెలో మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు ఆర్టీసీ కార్మికులు రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో బుధవారం మంథని ఆర్టీసీ డిపో ముందు కార్మికులు విధులు బహిష్కరించి గేట్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఆర్టీసీ కార్మికుల ఇతర సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని ఎన్నికల మేనిఫెస్టో చైర్మన్ గా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఉన్నారు కాబట్టి మంత్రి వెంటనే స్పందించి ఆర్టీసీ కార్మికుల సమ్మె విషయంలో జోక్యం చేసుకొని ఆర్టీసీ సంఘాల ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే ఆర్టీసీ యాజమాన్యం సమ్మెను విచ్చినం చేయడానికి ప్రయత్నం చేస్తుందని శిక్షణలేని డ్రైవర్లతో బస్సులు నడిపించడం వల్ల బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఏ బస్సు ప్రమాదానికి గురైన ఆర్టీసీ యాజమాన్యం,ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ పెద్ద సంక్షేమ రంగమని గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణాలు చేస్తున్నారని ఇలాంటి సేవా రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల అందరి పైన ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి కార్మికుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేసి ఆర్టీసీని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, ఆర్టీసీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మెరిట్ ఉపకార వేతనాలు.





### విద్యార్థి ప్రోత్సాహక నగదు అందజేత ప్రభుత్వ బడిని ప్రోత్సాహించటం చాలా సంతోషం... పియంఓ ప్రభాకర్రెడ్డి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, నగదు ప్రోత్సాహక నగదు, మరియు మెరిట్ స్కాలర్ షిప్ లను అందించారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కట్టుకాచారం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించి ప్రభుత్వ బడికి సహకరిస్తున్నారు. గ్రామానికి చెందిన కోకారు వెంకటేశ్వర్లు, ఏటుకూరి పుల్లయ్య కుటుంకు సభ్యులు విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మొత్తం 40 మందికి ప్రతీ టా రూ 1000 చొప్పున ప్రతీ ఏటా అందించనున్నారు. అదే విధంగా ప్రతీ తరగతి లో ప్రతిభ చూపిన మొదటి స్థానం కు రూ. 2 వేలు, రెండో స్థానం సాధించిన విద్యార్థులకు రూ. 1,000 చొప్పున మెరిటి స్కాలర్స్ షిప్ లను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్రెడ్డి చేతుల మీదుగా అందించారు. అనంతరం బడి బాట కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతు .... ప్రభుత్వ బడిని బలోపేతం చేసేందుకు స్థానికులు చేస్తున్న కృషి ప్రసంశించారు. ఇలాంటి వారు మరింత మంది ముందుకు వచ్చి విద్యాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్యేం సరేందర్, సర్పంచ్ సైదులు, మాజీ సర్పంచ్ కోటి శ్రీనివాసరావు. దాతలు ఏటుకూరి వెంకయ్య, సునందాదేవి, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాండాను, ఉపాధ్యాయులు ఇటిక్యాల సురేష్, రఫీయుద్దన్ నారాయణరావు, కళ్యాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

## నాచుపల్లి సొసైటీ ఆధ్వర్యంలో బౌద్ధ స్తూపం వద్ద మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**


ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూఆనాటి ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే ఈనాటి ప్రభుత్వం మద్దతు ధర తో పాటు ఐదు వందల బోనస్ ఇస్తుందన్నారు. దీ=హా పది సంవత్సరాలు అధికారంలో ఉండి 8 లక్షల 19 వేల కోట్ల అప్పు చేసిందని ఆయన ఆరోపించారు. ఏ ఎన్నికలు వచ్చినా ఈ ప్రభుత్వం ని ప్రజలు దీవిస్తారని ఆయన అన్నారు. కొంతమంది గుంట నక్కల్లా ఆరోపణలు చేస్తూన్నారని ,ప్రజలే వారికి బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. నాడు అధికారంలో ఉండి రైతులకు బేడీలు వేసి ఈనాడు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవాచేశారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా ఇంకా నాలుగు ఎన్నికలు వచ్చినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వం ని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ రాంప్రసాద్, అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి రాధా, ఎంపీడీవో ఎర్రయ్య,మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, జిల్లా పార్టీ నాయకులు కొడాలి గోవిందరావు, వేగినాటి లక్ష్మీ నరసయ్య, రాయి గూడెం సర్పంచ్ బోయిన వేణు, బొందయ్య, పసుపులేటి ఉపేందర్, నేలకొండపల్లి తొమ్మిదవ వార్డ్ మెంబర్ సామల కోటేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు...



## గ్రామ స్థాయి నుండి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన వీరబోయిన నాగేశ్వరరావు

### ప్రజలకు సేవ చైయడమే నా లక్ష్యం:-వీరబోయిన

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22, నీలగిరి వార్త న్యూస్**



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

| S.No. | NAME | POSITION |
|---|---|---|
| 56. | Battu Murali Nayak | Executive Member |
| 57. | Konda Venkanna | Executive Member |
| 58. | Kasanaboina Badram | Executive Member |
| 59. | Veeraboyina Nageswara Rao | Executive Member |
| 60. | Palakurthi Rathna Bushnam | Executive Member |
| 61. | Mareboina Haribabu | Executive Member |
| 62. | Nagabandi Venkateswarlu | Executive Member |
| 63. | Sarampelli Rami Reddy | Executive Member |
| 64. | Bonagiri Saidulu | Executive Member |
| 65. | Banoth Laxman | Executive Member |
| 66. | Kanithi Krishna | Executive Member |
| 67. | Islavath Sathish | Executive Member |
| 68. | Bukya Deva Nayak | Executive Member |
| 69. | Avula Srinivasa rao | Executive Member |
| 70. | Murram Veerabadram | Executive Member |
| 71. | Irpa Santha | Executive Member |
| 72. | Sayyad Munna | Executive Member |
| 73. | Sundari Suresh | Executive Member |

We sincerely hope and trust you will strengthen the Congress party by striving hard and put in every nerve to build up the organization from gross-root level.

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee



అన్నపురెడ్డిపల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన వీరబోయిన నాగేశ్వరావు జిల్లా స్థాయి ఎగ్జిక్యూటివ్ మెంబర్గా ఎన్నికైన సందర్భంగా వీరబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ అశ్వరావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ కి ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి,తుమ్మల నాగేశ్వరరావు కి,మరియు తెలంగాణ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను,మీరు చూపిన విశ్వాసం నాకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు సేవ చేయడం నా ప్రధాన లక్ష్యంగా తీసుకుంటాను. మీ ఆశయాలను నిలబెట్టే విధంగా కృషి చేస్తానని అన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి తిరుగుండదు -మంత్రి తుమ్మల

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 22,నీలగిరి వార్త న్యూస్**

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, కో-ఆపరేటివ్, చేనేత అనుబంధ సంస్థల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక శాసనసభ్యుడు జారె ఆదినారాయణ ఈరోజు అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలోని కమలాపురం, తొట్టిపంపు గ్రామాలలో సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలను పరిశీలించారు,ప్రాజెక్ట్ పరిధిలో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించారు,అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గం యాతాలకుంట లిఫ్ట్ ఇరిగేషన్ కేంద్రాన్ని సందర్శించి సత్తుపల్లి ట్రంక్ కెనాల్ కాలువ పనుల ప్రస్తుత స్థితిని సమీక్షించారు పనులు సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు...






# పండగలా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు.





### పేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ఇందిరమ్మ పథకం.

### డిప్యూటీ కమిషనర్ ప్రసన్న కుమారి, కార్పొరేటర్ సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ పథకం గృహలక్ష్మి పేరుతో ఇల్లు లేని పేదలకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేస్తూ ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేరుస్తుందని ఆ క్రమంలో ఇండ్లు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులందరూ పండగలాగా గృహప్రవేశ కార్యక్రమాలు చేపడుతున్నారని జి డబ్ల్యు ఎం సి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న కుమారి స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మరియు హౌసింగ్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమాలు ఈనెల 20 నుంచి 26 వరకు చేస్తున్నామని అందులో భాగంగా ఈరోజు 37వ డివిజన్లోని ముదిరాజ్ కాలనీలో గంగరబోయిన విజయ్ ఆటో డ్రైవర్ నూతన ఇంటిని డిప్యూటీ కమిషనర్ స్థానిక కార్పొరేటర్ డిఇ, ఆర్ ఐ, ఏఈలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు అందరు కలిసి గృహప్రవేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఉద్దేశించి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న కుమారి కార్పొరేటర్ సువర్ణ సురేష్ డిఇ విష్ణువర్ధన్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ముఖ్యంగా ఇల్లు లేని పేదలకు సొంత ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయంతో ఇందిరమ్మ ఇంటి పథకాన్ని తీసుకొచ్చిందని ముఖ్యంగా నిరుపేదలకు ఈ పదకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఇప్పటివరకు 37వ డివిజన్లో 30 మంది వరకు ఇండ్లు పూర్తి చేసుకున్నారని రాబోయే కాలంలో డివిజన్ కు ఇచ్చిన 248 మందితో పాటు లబ్ధిదారులను గుర్తించి మరిన్ని ఇండ్లు కూడా మంజూరు చేస్తామని అన్నారు సొంతింటి కల నెరవేరిన లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని ఇల్లు రాని వాళ్ళందరికీ కూడా అర్హులకు రాబోయే నెలలో మరిన్ని నూతన ఇండ్లను ప్రభుత్వం ఇస్తుందని ప్రతి ఒక్క పేదలు ఈ పథకాన్ని ఉపయోగించుకొని సొంతిల్లు నిర్మాణం చేసుకోవాలని కోరారు. ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరియు స్థానిక మంత్రి కొండ సురేఖ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ ప్రతిభ ఏ ఇ లు హారిక రెడ్డి, తేజస్విని ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు బోయిన దూడయా సంగారబోయిన చందర్, బెదద వీరన్న మిడుదల రాణి మాదాసి మధు, శంభుని గుడి చైర్మన్ బంగారు శ్రీనివాస్, కలకొట్ల కుమార్, అభిషేక్ సంతోష్ లతోపాటు లబ్ధిదారులు వారి కుటుంబం బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులకు ఉచిత అంబలి సేవా శిబిరం

**ఖమ్మం, నీలగిరి వార్త ఏప్రిల్ 22:**

స్థానిక జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ హాలు ముందు లిఫ్ట్ ఉన్న ప్రదేశంలో ప్రతిరోజు న్యాయవాదులకు రాగిజావ అందించేందుకు ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చింది. ఈసీ మెంబర్ తవనం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో డి డి ఎల్ చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో రాగిజావను ఉచితంగా వేసవి కాలం మొత్తం న్యావాదులందరికీ పంపిణీ చేయడం జరుగుతుంది. బుధవారం ఈ కార్యక్రమాని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి రాజగోపాల్ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన న్యాయవాదులు ఎండ నుంచి ఉపశమనం పొందుటకు తగు జాగ్రత్తలు పాటించాలని అదేవిధంగా ఆరోగ్యకరమైన పానీయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎడ్లపల్లి రమేష్, జనరల్ సెక్రటరీ కొప్పుల రవికుమార్, డి.డి.ఎల్. ట్రస్ట్ మెంబర్ తవనం శేఖర్ రెడ్డి, బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ, ప్రస్తుత బార్ కౌన్సిల్ మెంబర్ మందడపు శ్రీనివాస్ రావు, నిరంజన్ రెడ్డి, స్వామి రమేష్, శరత్ కుమార్ రెడ్డి, సత్య ప్రసాద్, మలీదు నాగేశ్వరరావు, కోన వెంకట గుప్తా విజయశాంత, డి కళ్యాణి, మరియు ఇతర సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఖర్గే తీరు పై బీజేపీ నిరసన


**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయటాన్ని నిరసిస్తూ ఖర్గే దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా... పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పొగర్తి సుధాకర్ మాట్లాడారు. బీజేపీని ఎదుగుదల ను తట్టుకోలేక పిచ్చి ప్రిభాషనలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలలో నమ్మకం కోల్పోయిన కాంగ్రెస్ ఇలాంటి పనులకు పాల్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మల్లె గోవిందరావు బాజా రామకృష్ణ. తంగెళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, కందరబోయినా గోపి, సూరేపల్లి జ్ఞానరత్నం పిట్టలు నూరి ఎలిగేటి గిరి, వెంకట్ అనీల్,ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రాదుకృష్ణ తంగెళ్ల సతీష్, కొండా హర్షవర్ధన్, కందరబోయిన గోపి, సూరేపల్లి జ్ఞానరత్నం, పిట్టల సూరిబాబు ఎలిగేటి గిరి, వెంకట్, అనిల్, మూకు రమేష్, శ్రీనివాస్, నారాయణ, గెల్లా చక్రపాణి, డి.వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# శ్రీ భద్రకాళి శ్రీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు.







### సింహ వాహనం, గజవాహనం, శ్రీ లక్ష్మీ మాత అవతారం, కల్యాణోత్సవం, ఉభయ దాతలైన ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షులు గుండా ప్రకాష్ దంపతులు.

### పూజారికాములు అన్నదా అన్న ప్రసాద వితరణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడుచున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజుతో నాల్గవ రోజుకు చేరుకున్నాయి. అనంతరం చతుః స్థానార్చన, ఉత్సవాంగ నిత్యబలి పూర్తిచేసి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి సింహవాహనం మీద ఊరేగింపు జరిపారు. సాయంకాలం గజవాహనం మీద శ్రీలక్ష్మీమాతగా అలంకరించి ఊరేగించి దేవస్థాన ప్రాంగణంలో సుందరంగా నిర్మించిన కళ్యాణ మండపంలోకి శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ సుందర మూర్తులను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని అధికారులు మరియు అర్చకులు ఆధ్వర్యవములో అర్చకుల పరస్పర సమన్వయంతో నిర్వహించడం ఒక దివ్యానుభూతిని కలిగించింది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలైన ఆర్యవైశ్య (పట్టణ) సంఘం, వరంగల్ వారు పూజాదికములు నిర్వహింపజేసిన అనంతరం మధ్యాహ్నం దాదాపు 2000 మందికి అన్నదానం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వరంగల్ వారు ఆలయానికి విచ్చేసిన భక్తులకు జరిపిన అన్నదానం భక్తుల ప్రశంసలకు పాత్రమైంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి వీరన్న, వీరమల్లయ్య ,అయితా గోపీనాథ్, అల్లాడి వీరభద్రయ్య, అయితా ప్రసాద్, పొలారపు కృష్ణమూర్తి తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అమ్మవారికి అభిషేకం అనంతరం ముత్తయిదువులు సామూహికంగా కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంకాలం గజవాహన సేవ ఉభయదాతలు చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం, వరంగల్ ఉమ్మడి జిల్లా కులస్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వరయోగుల సురేష్ – రమాదేవి దంపతులు తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం సాయంకాలం గం॥ 07–00లకు ప్రారంభమైంది. చతుర్దశ భువనాధీశ్వరుడు అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, దేవదేవుడు జగద్రక్షణార్ధము సకల దేవతలు, శివ భక్తుల యొక్క ఆయురారోగ్య ఐశ్వర్యముల అభివృద్ధి సకలాభ్యుదయ నిశ్రేయసముల కొరకు అవతరించిన శ్రీ భద్రేశ్వరునికి వివాహాంగ భూతముగా ద్వితీయ స్వర్ణయజ్ఞోపవీతమును సమర్పించారు. అనంతరం "మదర్థం కన్యాం వృణీధ్వం" అని ఎనమండుగురు బ్రాహ్మణులను దక్షిణ ఇచ్చి పర్వతరాజు వద్దకు పంపగా కన్యాదాతలకు బ్రాహ్మణులు వరుని మూడుతరాల ముందు వంశ చరిత్ర వివరించి కన్యను అర్థించి కన్యాదాత తన పూర్వజుల మూడుతరాల వంశ చరిత్రను వివరించి కన్యను వరింపుడు అని బ్రాహ్మణులను ప్రార్థించిన పిమ్మట లోక కళ్యాణము గూర్చి వరించుచున్నాము అని బ్రాహ్మణులు అంగీకరించినట్లు జరిపిన తంతు భక్తులను ఆకట్టుకుంది. అపుడు కన్యాదాత అయిన పర్వతరాజు జగద్రక్షుడైన భద్రేశ్వరుడను పేరుగల శివుని కొరకు నా కన్యను ఇచ్చుచున్నాను. అని వాగ్దానము చేయగా కన్యాదతచే పరపూజ, మధుపర్కవిధి నిర్వహించి వరుని కాళ్ళు కడిగి కన్యాదానము మహా సంకల్ప పఠన పూర్వకంగా జరిపి మంగళాష్టకముల చూర్ణిక పఠించి వధూవరులు ఒక శిరస్సుపై మరియొకరు గుడజీరక మిశ్రమము (జిలకర్ర, బెల్లం) నుంచుకొని సుముహూర్తము జరుపబడిన అనంతరం యోక్త్ర మంగళ్యధారణము అక్షతారోపణము (తలంబ్రాలు) ఇత్యాది భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ ఘట్టాన్ని అర్చకులు సుస్వర మంత్రోచ్చారణ జరుపుతుంగా ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ముఖ్యఅర్చకులు పార్నంది నర్సింహమూర్తి, చెప్పెల వెంకటనాగరాజ శర్మ, వేదపాఠశాల అధ్యాపకులు తాతాభట్ల నర్సింహాశర్మలచే నిర్వహింపబడిన కళ్యాణోత్సవ తంతు తంతు భక్తులకు నేత్రోత్సవాన్ని కలిగించింది. ఈ సందర్భముగా ప్రముఖ అద్వైత వేదాంత శాస్త్ర పండితులు "పురాణవాచస్పతి" శుకపౌరాణిక, ఇత్యాది బిరుదాంచితులు ప్రఖ్యాత అద్వైత వేదాంతశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ, కరీంనగర్ జరిపిన "శివకళ్యాణ వైభవము " ప్రవచనము శ్రోతలను అలరింపజేసింది. ప్రకృతి సిద్ధమైన భద్రకాళీ దేవస్థాన వాతావరణం ఆలయ ప్రాంగణంలో ఒకవైపు, అర్చకులు నిర్వహించే తంతు వేదమంత్రాలు ఇంకొకవైపు మహేశ్వరశర్మ గారి ప్రవచనం మిరుమిట్లు గొలిపే విద్యుదీపకాంతులు మాటల్లో చెప్పడానికి అందని ఒక దివ్యమైన మధురానుభూతిని భక్తులకు ప్రసాదించింది. ఈ కళ్యాణోత్సవం అనంతరం రుచికరమైన విందు భోజనం భక్తులందరికీ కళ్యాణ ప్రసాదముగా అందజేశారు. కళ్యాణోత్సవ వేదిక అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. వివిధ రకాల పూలు, మామిడాకులు, కొబ్బరిమట్టలు, అరటిచెట్లు ఇత్యాది వాటితో అలంకరణలతో శోభాయమానంగా ఉండటానికి కారణభూతులైన ఆలయ చైర్మన్, ధర్మకర్తలు కార్యనిర్వహణాధికారిని భక్తులు ప్రశంసించారు.

# వైభవంగా శ్రీ రామానుజాచార్యుల శోభాయాత్ర.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడి మధ్యన గోవింద పై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుండైన శ్రీ గోవిందరాజస్వామి దివ్య సన్నిధానం కొలువైన జగద్గురు భగవత్ శ్రీ రామానుజాచార్యుల తిరునక్షత్రం పురస్కరించుకొని (జయంతి) సందర్భంగా మన గోవిందరాజుల గుట్ట నుండి భగవత్ శ్రీ రామానుజాచార్యుల శోభాయాత్ర పురవీధుల గుండా శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో ఈ శోభాయాత్ర రథయాత్ర అశేష భక్తజన బాధ్యులు మంగళ వాయిద్యాలతో మేల తాళాలతో భక్తుల కోలాటాలతో వందలాదిమంది వెంటరాగా ఈ శోభాయాత్ర గోవిందరాజుల గుట్ట నుండి ప్రారంభించబడి స్టేషన్ రోడ్. హెడ్ పోస్ట్ ఆఫీస్. వరంగల్ చౌరస్తా. జిపిఎన్ రోడ్. స్టేట్ బ్యాంక్ గల్లీ నుండి రాధికా థియేటర్. పాత కూరగాయల మార్కెట్ మీదుగా తిరిగి శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవము మూర్తుల ఆలయం వరకు కొనసాగబడును ఈ శోభాయాత్రకు ముఖ్య అతిథిగా తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్. ప్రముఖ వ్యాపారవేత్త భారతి వెంకటేశ్వర్లు. లతోపాటు ఆలయ అర్చకులు వరయోగుల ప్రసాద్. జగన్నాథం కిరణ్ స్వామి. వరయోగుల లక్ష్మణస్వామి. వెంకటేశ్వర్లు. జగన్నాథం రాము. తాడూరి రమేష్. తాడూరి గోపి. లతోపాటు స్థానిక భక్తులు బండా శ్రీనివాస్. మల్లెల శంకర్. హరిదాస్యం సురేష్. చెన్నూరి నటరాజ్. లతోపాటు పెద్ద ఎత్తున భక్తులు శ్రీ రామానుజాచార్యుల శోభాయాత్రలో పాల్గొనడం జరిగినది శోభాయాత్ర తిరిగి శ్రీ గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల ఆలయమునకు వచ్చిన తర్వాత దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి భక్తులకు తీర్థ శతకోప ప్రసాదములతో పాటు మంగళ శాసనం గావించడం జరిగినది.





# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలపై మంత్రి హామీ విజయవంతమైన చర్చలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీ బత్తిని సుదర్శన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో గౌరవ హెల్త్ మినిస్టర్ గారిని కలిసి ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు 25 నిమిషాల పాటు విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ముఖ్యంగా క్రింది అంశాలను మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. ఫార్మర్ (104) ఖీణనూ ఫార్మసీ ఆఫీసర్స్‌కు పది నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి. వీనూ=దీ ద్వారా పరీక్షలు రాసిన 732 మంది ఫార్మసీ ఆఫీసర్స్‌కు ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల చేసి ఖాళీలన్నీ భర్తీ చేయాలి. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అదనపు ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టులు సృష్టించాలి. మందులు ఉన్న ప్రతి కేంద్రంలో ఫార్మసీ చట్టాల ప్రకారం ఫార్మసీ ఆఫీసర్స్ నియామకం తప్పనిసరి చేయాలి. పల్లె, బస్తీ దవాఖానాల్లో 3000 పోస్టులు భర్తీ చేయాలిజిల్లా ఆసుపత్రుల్లో క్లినికల్ ఫార్మసీ విభాగాలు ఏర్పాటు చేయాలి. పోర్టల్‌లో హోదాలు 71 ప్రకారం సవరించాలి. అడ్‌హాక్ ప్రమోషన్లు, సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్‌కు తక్షణ పదోన్నతులు ఇవ్వాలిప్రత్యేకంగా డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేయాలి. ఈ అంశాలపై మంత్రి గ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ (హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్) మరియు ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీలను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. అలాగే పి.ఆర్.సి కమిటీ చైర్మన్ శ్రీ శివశంకర్ గారిని కలిసి వినతి పత్రం అందజేసి సుమారు 30 నిమిషాల పాటు చర్చలు జరిపారు. ఫార్మసీ ఆఫీసర్స్‌కు విద్యార్హతలు, విధుల ఆధారంగా కనీస బేసిక్ పే ?50,000 ఉండాలని, ప్రస్తుతం ?31,270 మాత్రమే ఉండడం అన్యాయమని తెలియజేశారు. ఫార్మసీ క్యాడర్‌కు డాక్టర్లతో సమానమైన మెరుగైన వేతనాలు కల్పించాలని కోరారు. దీనిపై చైర్మన్ గారు సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కందకట్ల శరత్ బాబు , స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్ , హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎ.వి. శ్రీహరి ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదం

### మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 22:



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం ఖమ్మం సుందరయ్య భవనంలో ప్రథమ సోషలిస్టు వ్యవస్థ స్థాపకుడు అమరజీవి వి.ఐ. లెనిన్ 156వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, అధ్యక్షతన జరిగిన లెనిన్ జయంతి సభలో మాట్లాడుతూ ప్రపంచంలో ఒక మనిషిని, వేరొక మనిషి, ఒక జాతిని మరొక జాతి, ఒక దేశాన్ని మరో దేశం దోపిడీ చేయనటువంటి ఒక వ్యవస్థను రూపొందించిన మహనీయుడు లెనిన్ అన్నారు. మార్క్స్, ఏంగెల్స్ రూపొందించినటువంటి ప్రణాళికను ఆర్థిక తత్వశాస్త్రాన్ని ఆచరణలో అమలుపరచిన గొప్ప విప్లవకారుడు లెనిన్ అని అన్నారు. అప్పటి వరకు లేనటువంటి ఒక వ్యవస్థను రూపుదిద్దటమే కాకుండా ఆ వ్యవస్థ ఇతర దేశాలలో కూడా రూపుదిద్దుకొనేందుకు పాటుపడిన వ్యక్తి అని అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రపంచ ఆధిపత్యం కోసం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేస్తున్న సామ్రాజ్యవాద దురహంకార విధానాలకు మద్దతు ఇస్తూ భారత ప్రధాని మోడీ ఆయనను సమర్థిస్తూ వ్యవహరించటం సిగ్గుచేటన్నారు. మన దేశానికి వచ్చిన అమెరికా ఉపాధ్యక్షుడు వ్యాన్స్ తో మోడీ దేశానికి నష్టకరమైన రక్షణ ఇంధన మరియు స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవసాయం పాడి పరిశ్రమ తదితర రంగాలలో అవమానకరమైన ఒప్పందాలు చేసుకునే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థుల జీవితాలతో దురహంకార ట్రంప్ చెలగాటమా డుతుంటే ఇక్కడ మోడీ జె.డి వ్యాన్స్ పిల్లలతో ఆటలాడుకుంటున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు. అలాగే మధ్య భాగంలో ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి ప్రజలపై మారణకాండ కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా దళిత ఆదివాసీ బహుజనులపై హిందూ మతోన్మాద దాడులు పెరుగుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద విధానాలు అనుసరిస్తూ రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను హరించి వేస్తున్నదని విమర్శించారు. ఈ సమయంలో విప్లవ పార్టీల ఐక్యత ఆవశ్యకత ఏర్పడిరదని ఆయన తెలియజేశారు. రష్యా సోషలిస్టు నిర్మాత కామ్రేడ్ లెనిన్ చేసిన పోరాటాలను విజయాలను అధ్యయనం చేయాలని మనదేశంలో కూడా నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం జరిగే పోరాటాలలో పాల్గొనాలని, కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా, వివిధ వర్గాల ప్రజలు చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, బండి పద్మ, జిల్లా కమిటి సభ్యులు నందిపాటి మనోహర్, పారుపల్లి ఝాన్సీ , ఎ న్ . ెక . బ షీ ం ు దీ్ద న్ , ఎస్.కె.వి.ఎ.మీరాసాహెబ్, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా నాయకులు ఆర్.ప్రకాష్, ఖమ్మం 1,2 టౌన్ కార్యదర్శులు, నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, బొడ్డు మధు,నెల్లూరి వీరబాబు, వై. శ్రీనివాసరావు ఎస్కే ఆఫ్జల్, నన్నక గోవిందరావు, రామారావు, జాన్, పడిగాల నాగేశ్వరావు సిహెచ్. భద్రం, పుల్లారావు, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఐ వి వై నరేన్ క్రికెట్ అకాడమీ “టీ-షర్ట్ ఢ లాంచ్ ప్రత్యేక ఆకర్షణ

## విద్యార్థుల కోసం క్రికెట్ సమ్మర్ క్యాంప్ ప్రారంభం .

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ సీతారాంపూర్ లోని ఐ వి వై సి బి ఎస్ సి విద్యా సంస్థలో నరేన్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్‌ను ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు క్రికెట్ శిక్షణతో పాటు టీ-షర్ట్ మరియు హాట్ లాంచ్ చేశారు.సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్ , కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీతారాంపూర్ కార్పొరేటర్ గుమ్మడి రాజు , క్రికెట్ కోచ్ నరేన్ మాట్లాడుతూ,“వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని , క్రీడలు ముఖ్యంగా శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయి అని , వారు పేర్కొన్నారు .విద్యార్థులకు ప్రాథమిక నైపుణ్యాల నుండి ప్రొఫెషనల్ స్థాయి వరకు శిక్షణ అందిస్తామని సమ్మర్ క్యాంపు ద్వారా క్రీడా ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం జరుగుతుందని వారు తెలిపారు . వేసవి సెలవులను ఆనందంగా గడపడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే నైపుణ్యాలను నేర్చుకుంటారన్నారు. ఇందులో చెస్ కోచ్ అనూప్ ,బాస్కెట్బాల్ కోచ్ జీవన్ , వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు







# ముద్ర లోన్ ఇప్పిస్తామని చెప్పి డాక్యుమెంట్స్ క్రియేట్ చేసి ఆన్లైన్లో పెట్టి ఫేస్బుక్ లో వచ్చిన వ్యాప్ ద్వారా ప్రజలకు ఆన్లైన్లో పెద్ద ఎత్తున మోసాలు.

**కోటగిరి, ఏప్రిల్ 22, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని ఒక వ్యక్తికి లోన్ అవకాశం వచ్చిందని అప్పు తీసుకుందామని ఉద్దేశంతో ఫేస్బుక్ లో వచ్చిన నంబర్స్ సంప్రదించగా మేము ముద్ర లోన్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి మీకు ఎలాంటి ఫీజు ఉండదు అని అంటారు తర్వాత ఇన్సూరెన్స్ పేరు చెప్పి ఎన్ని వేల నుంచి 10000 చెప్తారు ఫస్ట్ తర్వాత పెద్ద మొత్తంలో ఉంది కాబట్టి మల్లొక 17,000 కడితేనే మీకు లోన్ మంజూరు అవుతుందని వాళ్ళు తెలియజేస్తున్నారు ఈ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారు ఇలాంటి మోసపూరితమైన వార్తలను అడ్వర్టైజ్మెంట్లను ఫేస్బుక్లో ఇవ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆన్లైన్ మోసాలను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ వ్యక్తి ఏ రోజు ఫోన్పే ద్వారా 8950 రూపాయలు చెల్లించారు. అతను పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయగా 193 కి కాల్ చేయమన్నారు కాల్ లో సంప్రదించగా హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ వాళ్ళు కేసును టేకప్ చేశారు వారికి పూర్తి సమాచారం అందించడం జరిగింది. ఈ మేరకు ఎట్టి పరిస్థితుల వలన పట్టుకొని ఇలాంటి మోసాలకు అట్టుకట్టలు వేస్తామని క్రైమ్ బ్రాంచ్ వాళ్ళు తెలియజేశారు ఇలాంటి మోసపూరితమైన ఏమైనా వస్తే 103 కి కాల్ చేయాలని వాళ్లు సూచించారు. ఆన్లైన్ మోసాల పట్ల రోజుకు ఎంతో మంది బలైపోతున్నారు. లోన్ వస్తుందంటే ఆశగా ఉంటది. అందుకనే పోతే కొద్ది రూపాయలు పోతాయి కానీ లోను వస్తుందని నా లోన్ తీరిపోతుంది అని ఈఎంఐ కట్టుకోవచ్చని గేమ్ మాతో కొంతమంది అప్పై చేసుకుంటున్నారు అది అప్పై చేసుకోవద్దని నేను స్వయంగా తెలియజేస్తున్నాను ఎందుకంటే ఒక బాధ్యతను దీంట్లో. నాది కోటగిరి న?







# మున్నూరుకాపు సంఘం యువజన విభాగంరాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాసరాజు పటేల్ నియామకం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

వేములవాడ ఉత్తర తెలంగాణ రాష్ట్రమున్నూరు కాపు పటేల్ సంఘ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ గారి అధ్యక్షతన నూతనంగా తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా కరీంనగర్ కి చెందిన కాస రాజు పటేల్ గారికీ నియామక పత్రము అందజేసి వారికి శాలువాతో సత్కరించి రాజరాజేశ్వర స్వామి ఫోటో అందజేయడం జరిగినది కొండా దేవయ్య పటేల్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో సుమారు 584 మండలాలు 12వేల గ్రామ సంఘాలలో యూత్ కమిటీ సంఘాలు ఏర్పాటు చేయాలని యూత్ కమిటీ ల ద్వారా యువకులందరినీ ఒక ఐక్యతకు తీసుకువచ్చి రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా యువకులందరూ ఉద్యోగాలలో బిజినెస్ లో సెటిల్ అయ్యే విధంగా యూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని ఈరోజు గ్రామస్థాయి స్థానిక ఎన్నికలలో వార్డ్ స్థాయిలో వార్డ్ మెంబర్లు ఎక్కువ సంఖ్యలో గ్రామ సర్పంచులు ఉపసర్పంచ్లు ఎక్కువ సంఖ్యలో గెలవడం జరిగిందని మున్సిపల్ ఎన్నికలలో యువకులు చాలామంది కౌన్సిలర్లుగా చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం జరిగిందని మరియు కార్పొరేషన్లలో కార్పొరేటర్లుగా మేయర్లుగా యువకులందరికి అవకాశాలు వచ్చినాయి రాబోయే హైదరాబాద్ కార్పొరేషన్ లో వరంగల్ ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలలో యువకులందరూ కార్పొరేటర్ గా గెలిచి మున్నూరు కాపు జెండా ఎగరవేయాలని కోరుచూ ఈరోజు 24 మున్సిపాలిటీలలో చెర్మన్ జెండా ఎగురవేయడం జరిగిందని సుమారు ఒక వెయ్యి మంది గ్రామ సర్పంచులు ఉప సర్పంచులుగా ఎన్నికయ్యారని వేల సంఖ్యలో వార్డు సభ్యులు కౌన్సిలర్లు కార్పొరేటర్లు గెలవడం జరిగిందని వచ్చే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో మున్నూరు కాపు పటేల్స్ యువకులందరూ ఎంపిటిసిలుగా జడ్పిటిసిలుగా గెలవాలని దానికి స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్ర



వ్యాప్తంగా 33 జిల్లాలలో మండలాలలో గ్రామస్థాయిలో మున్నూరు కాపు పటేల్స్ యూత్ కమిటీలు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శవంతంగా యువతరం ముందు సాగాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య పటేల్ మహిళా పటేల్ సంఘం స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పురెల్లి సరోజ పటేల్ కూరగాయల కొమురయ్య పటేల్ నామాల పోశెట్టి పటేల్ సంఘం స్టేట్ మీడియా సెక్రటరీ వంగాల రమేష్ పటేల్ మరాఠీ సత్తన్న పటేల్ పాల్గొన్నారు

# గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించి సంరక్షించాలని కాచిగూడకు చెందిన లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లాను రాజ్ భవన్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, గోవత్స ఫౌండేషన్ ల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ఫౌండేషన్ ప్రతినిధులు రిథేష్ జాగీర్దార్, తరుణ్ మెహతా, నరేష్ పరేఖ్, మురళీ మనోహర్ పాలోడ్, బద్రివిశాల్ లోయా తదితరులు గవర్నర్ కు వివరించారు. గోవత్స ఫౌండేషన్ ద్వారా గడిచిన 14 సంవత్సరాలలో 22 గోశాలలకు దాదాపు రూ.19 కోట్ల పశుగ్రాసాన్ని విరాళంగా అందించామని వారు తెలిపారు. అనంతరం లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ ప్రతిమను గవర్నర్ కు అందజేసి ఘనంగా సత్కరించి అభినందించారు. గోవుల సంరక్షణ కోసం చేపడుతున్న సేవలు అభినందనీయమని గవర్నర్ శివ్ ప్రతాఫ్ శుక్లా అన్నారు.




# సనుగుల పాఠశాలలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

## ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని సనుగుల ప్రాథమిక పాఠశాల సనుగులలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఇందులో వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చి పాఠశాల విద్యార్థులను ఆశీర్వదించారు ఇందులో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి డిఎస్సి ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపడుతుందని ఇంటర్నేషనల్ స్థాయికి తగ్గ పాఠశాలలు కళాకారులు ఏర్పాటు చేసి విద్యను అందిఅతున్నామని చదుకున్న పిల్లలకి ఉద్యోగ రంగాల్లో ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం ఇచ్చేలా కృషి చేస్తున్నమని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ ఉప సర్పంచ్ శెనిగరపు స్వామి ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మరియు నాయకులు ఉపాధ్యాయులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు







# గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాజంపేట మండల్ లోని పొందుర్తి,తాలమడ్ల శివాయిపల్లి, పెద్దాయిపల్లి,మరియు అరేపల్లి గ్రామాల నుండి బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన భారీ సంఖ్యలో యువత మరియు కార్యకర్తలు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలకు మరియు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పనితీరుకు ఆకర్షితులై, రాజంపేట మండలంలోని పలు గ్రామాల నుండి 40మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి (టిపిసిసి ప్రధాన కార్యదర్శి).పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన నాయకులు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కార్యకర్తలే పార్టీకి బలమని, కొత్తగా చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తామని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి కృషి చేస్తామని కొత్తగా చేరిన కార్యకర్తలు ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో, రాజశేఖర్,లింగం, శ్రీనివాస్, రాజు, రంగ కిషన్, సురేష్, వేణు, స్వామి, రాజు, ప్రవీణ్, భాస్కర్, యాదగిరి, సంజీవ్, సాయిలు, నరేష్, నవీన్ ప్రశాంత్, రమేష్, స్వామి, బ్రహ్మం గణేష్, రాజు, శెట్పల్లి లింగం, లక్ష్మి రాజు ఉన్నారు.





# అంగన్వాడి కేంద్రంలో డ్రాయింగ్ బుక్స్, పెన్నులు , కుక్కర్ చేయూతా.

## కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ఐసిడిఎస్ పోషన్ పక్వాడలో భాగంగా కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతి రాంపూర్ సెక్టార్, పోచమ్మ వాడ అంగన్వాడి సెంటర్లో డొనేషన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ మాసం గణేష్ కార్పోరేటర్ హాజరై డొనేషన్ డే ను పురస్కరించుకొని పిల్లలకు డ్రాయింగ్ బుక్స్, స్కెచ్ పెన్నులు , అంగన్వాడి కేంద్రంలో వంటకు అవసరమైన కుక్కరు ను అందజేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్ కోసం ఎంతో అవసరమని , పిల్లలను క్రమంగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పనితీరు అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపర్వైజర్ ఎస్ అరుణ మాట్లాడుతూ అంగన్వాడీలో పిల్లలు ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని, అంగన్వాడీ కేంద్రాలు ప్రైవేటు కంటే దీటుగా పనిచేస్తున్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలన అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లభిస్తున్న అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రోగ్రాంలో అంగన్వాడి టీచర్ సరూప , ఆయా , పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు .





# వేములవాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమైన మున్నూరు కాపు కళ్యాణ మండపం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతులు మీదుగా ప్రారంభోత్సవం**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో 2వ బైపాస్ రోడ్ లో బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు కళ్యాణ మండపం ప్రారంభించినారు ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ మండపం అన్ని విధాల పేదలకు మధ్యతరగతి వారికి కుల బంధువులందరికీ ఉపయో గపడుతుందని పేర్కొన్నారు సమాజంలో వెనుకబడిన తరగతుల అణగారిన వర్గాల అభివృ ద్ధి కొరకు కుల సంఘాలు సమావేశ మందిరాలు కళ్యాణ మండపా లు ప్రభుత్వము ఆర్థిక ఆర్థిక సాయం చేసి నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు సమాజం లో అందరిని కలుపుక పోవడం వల్లనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ సంఘ నిర్మాణం కొరకు అహర్నిశలు కృషిచేసిన కుల పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు ఎప్పటికీ ఐక్యమత్యం గా సంఘ కార్యక్రమాలు చేపట్టడం కులములో పేద మధ్యతర గతి వారికి సహాయకారంగా ఉండాలని కోరారు పట్టణ అధ్యక్షులు కోయినేని బాలయ్య మాట్లాడుతూ సంఘం మండపంనిర్మాణం చేయుటలో నా కార్యవర్గంతో పాటు కుల బాంధవులందరు సాయం చేశారని ఎంపీ బండి సంజయ్ నిధులతోని ఎమ్మెల్యే ఆది శీనన్న నిధులుతో అధ్యక్షులు నామాల పోశెట్టి కృషి బాగా ఉందని అన్నా రు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిల ర్లు తోటరాజు, ఇప్పపూల మమత, కొండ రాజశేఖర్, సిరిగిరి సంగీత, తుమ్ మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థంమాధవి రాజు,సెస్ చైర్మన్ నామాల లక్ష్మిరాజము, మాజీ మున్సిపల్ చైర్మన్ నామాల ఉమా, మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, జాతీయ కౌన్సిల్ మెంబర్ చిలుక రమేశ్,రాష్ట్ర నాయకులు వరాల దేవయ్య, ఉమ్మడి మున్నూరు కాపు వేములవాడ పట్టణ అధ్యక్షులు ఇప్పపూ ల అజయ్,నియోజకవర్గ పటేల్ అధ్యక్షులు సార శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర నాయకులు వరాల దేవయ్య, వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గం సభ్యులు నామాల పోశెట్టి, బింగి శ్రీను,మద్రిపల్లి మల్లేశం, ఆకుల శ్రీనివాస్, నామాల శేఖర్, చిలుక దేవరాజ్, బోనాల శివ,వరి లక్ష్మణ్, సోమినేని మహేష్,బుట్టి రమేశ్,జయరపు శ్రీధర్, ఉప్పుల దేవరాజ్, చేకూర్తి నవీన్,





రైకణపేట అంజయ్య, ఇప్పపుల వినోద్, రా మతీర్థపు వెంకన్న, కూరగాయల శంకరయ్య, మున్నూరుకాపు కులబంధావులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కారించాలి

**అనుభవం లేని డ్రైవర్ లతో నడిపంచాడంతో బస్సు ప్రమాదం**

**ఆర్టీసి కార్మికులకు తెలంగాణ జాగృతి సంపూర్ణ మద్దతుగా ఉంటుంది.**

**-గుంజపడుగు హరిప్రసాద్**

**జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జాగృతి, కరీంనగర్**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తున్నానని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు తెలంగాణ జాగృతి వారికి అండగా ఉంటుందని.ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి, ఉద్యోగులకు ప్రభుత్వ హోదా కల్పించాలని. అదేవిధంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు అన్నారు. ప్రభుత్వం కార్మికులతో చర్చలు జరిపి సమస్యలను నివారించాలాని సమ్మె ద్వారాప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తుందని వారు అన్నారు. ప్రభుత్వం పట్టింపులకు పోయి అనుభవం లేని వారితో బస్సులు నడిపిండంతో కరీంనగర్ లో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. ఇది ఇలాగే కొనసాగితే అనుభవం లేని డ్రైవర్ లతో బస్సులు నడిపిస్తే ప్రజల ప్రాణాలకు ముప్పు ఉంటుందని అనుభవం డ్రైవర్ లతో బస్సులు నడిపించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులతో చర్చలు జరిపి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్ లను పరిష్కారం చెయ్యాలని తెలంగాణ జాగృతి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

# ప్రతిభ రత్న అవార్డుకు డాక్టర్ బాలు ఎంపిక

**రవీంద్రభారతిలో ఈ శుక్రవారం అవార్డు ప్రధానం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 కు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డును శుక్రవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అందుకోవడం జరుగుతుంది. ఈ అవార్డుకు ఎంపిక చేసిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీల శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 350కు పైగా రక్తదాన శిబిరాలను,26 వేల యూనిట్ల పైగా రక్తాన్ని,తల సేమియా బాధిత చిన్నారులకు ఆరు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# సోమార్ పేట్ గ్రామంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి వార్షిక ఉత్సవాల సందర్భంగా ఆయన అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,**

గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.పండుగలు, జాతరలు మన సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబాలని, వాటిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని, గ్రామీణ దేవాలయాల అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని తెలిపారు.

భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్, దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# బోయినపల్లి విలాసాగర్ స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మరియు విలాసాగర్ స్తంభంపల్లి అంగన్వాడి కేంద్రంలలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు మరియు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు ఐసిడీఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఏఎల్ఎంఎస్సి మీటింగ్ నిర్వహించారు అస్సెస్మెంట్ కార్డులు పిల్లలకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు మరియు బోయినపల్లి విలాసాగర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ రజిత విలాసాగర్ టీచర్ లక్ష్మిబాయి స్తంభంపల్లి అంగన్వాడి టీచర్ భాగ్య ఆయాలు తల్లులు పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.







# కామారెడ్డి బస్సు డిపోలో ఉద్రిక్తత

**బస్సులు రాకుండా అడ్డుకున్న కార్మికులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆర్టీసీ సమ్మెలో భాగంగా కార్మికులు బస్సులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

రాష్ట్రవాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది. డిపోల నుంచి బస్సులు బయటకు రాలేదు. ఈ క్రమంలో కామారెడ్డి పట్టణంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రశాంతంగా కొనసాగుతున్న క్రమంలో ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఉదయం డిపో నుంచి నిజాంసాగర్ వెళ్లడానికి అద్దె బస్సును బయటకు తీయగా జేఏసీ నాయకులు అడ్డుకుని బస్సులో గాలి తీసేశారు. కార్మికులకు మద్దతుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మద్దతుగా సమ్మెలో కూర్చున్నారు. దాంతో పోలీసులు వారిని అరెస్టు చేయగా కార్మికులు అడ్డుకున్నారు. సమ్మెకు మద్దతిస్తే ఎలా అరెస్ట్ చేస్తారని నాయకులు ప్రశ్నించారు. దాంతో పోలీసులు, కార్మికులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఓ డ్రైవర్?ను పోలీసులు బురదలోకి తోసేశారని కార్మిక నాయకులు ఆరోపించారు. ఘటనను వీడియో తీస్తున్న వ్యక్తి ఫోన్ లాక్కున్నారని పేర్కొన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిని అరెస్టు చేసినందుకు పోలీసుల తీరును నిరసిస్తూ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ.. తమకు మద్దతుగా సమ్మెలో కూర్చున్న వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు. ఇది సమ్మెను నిర్వీర్యం చేయడమేనన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# విద్యార్థి దశలో కష్టపడితే జీవితమంతా సుఖ సంతోషాలే

**-మంథని పేరును విశ్వవ్యాప్తం చేయాలి**

**-మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

నీలగిరి వార్త:

విద్యార్థి దశలో ఏకాగ్రతతో ఇష్టపడి చదువుకుంటే, జీవితమంతా సంతోషమయంగా ఉంటుందని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించి కళాశాల స్థాయిలో ప్రథమ ద్వితీయ ర్యాంకులు సాధించిన గుండోజు శ్రీజ, పెండ్యాల శ్రీనిధి, ప్రైవేట్ కాలేజీలో చదివిన కొంద్ర అశ్విత్ గౌడ్ లను మంథని మున్సిపల్ పాలకవర్గం తరపున మంథని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యను ఆయి విలువైన సమయాన్ని చదువుకోవడానికి కేటాయించాలన్నారు. మంత్రి శ్రీధర్ బాబుంకి వంశీధర్, విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల రామ్ కుమార్, గుండోజు భాస్కర్, కొంద్ర నాగరాజు లు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ నుండి మున్సిపల్ కొ ఆప్షన్ ఎన్నికల కోసం నామినేషన్ వేయటం జరిగింది

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పురపాలక సంఘం కో ఆప్షన్ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ప్రజా ప్రతినిధుల కోటా కోసం మాజీ కౌన్సిలర్ లు పెద్దబోయిన ప్రవీణ్, హన్మడ్ల మానస, విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగి ప్రభాకర్ రెడ్డి, మైనారిటి కో ఆప్షన్ సభ్యులుగా షైక్ వసీమ్, నసీమ్ భేగం లు నామినేషన్ దాఖలు చేయటం జరిగింది.



# మన పర్యావరణాన్ని కాపాడుకుందాం





### జాగృతి సొసైటీ లీగల్ సెల్ మరియు వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు శివ పార్వతి

### ప్రపంచ ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే ) సందర్భంగా సామాజిక కార్యకర్తలతో ప్రత్యేక కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నేడు ప్రపంచ ధరిత్రి దినోత్సవం (ఎర్త్ డే ) పురస్కరించుకుని, మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తూ జాగృతి సొసైటీ లీగల్ సెల్ మరియు వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు శివ పార్వతి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా నందిపేట రవీందర్ , పుప్పాల భాస్కర్ మరియు కోలా రవీందర్ ముదిరాజ్ పాల్గొని విశ్లేషించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కాలుష్యం దృష్ట్యా మన భూమిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది.పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ భూమిని ప్రేమిద్దాం – నీటిని ఆదా చేద్దాం: భూగర్భ జల మట్టం పడిపోతున్న తరుణంలో నీటి వృధాను అరికట్టాలని, ప్రతి ఒక్కరూ నీటి పొదుపును అలవాటు చేసుకోవాలని కోరారు.రవీందర్ గారు మాట్లాడుతూ చెరువుల రక్షణకై కుత్బుల్లాపూర్, గజులరామారం పరిధిలోని చారిత్రాత్మక చెరువులైన కాముని చెరువు, ఫాక్స్ సాగర్, రంగధాముని చెరువు, అంబీర్ చెరువు వంటివి ఆక్రమణలకు గురై కనుమరుగవుతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పునశ్చక్రీకరణ (రేసైకిల్ ) పద్ధతులను పాటించాలని, పర్యావరణ హితమైన జీవనశైలిని అవలంబించాలని సూచించారు. మొక్కలు నాటడం: గాలి, నీరు, భూమిని శుభ్రంగా ఉంచేందుకు విరివిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.శివ పార్వతి మాట్లాడుతూ "మన భూమిని కాపాడుకుందాం – మన భవిష్యత్తును కాపాడుకుందాం"హైదరాబాద్ నగరం ఐటి హబ్ గా ఎదుగుతున్నా, మన చుట్టూ ఉన్న జలవనరులు (చెరువులు) మాయమై పోవడం పర్యావరణ సమతుల్యతకు ముప్పు అని, వీటిని కాపాడుకోవడానికి ప్రభుత్వం మరియు ప్రజలు కలిసి పనిచేయాలని ఈ సదస్సు ద్వారా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పర్యావరణ హిత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి, రాబోయే తరాలకు పచ్చని భూమిని అందించేలా సహకరించవలసిందిగా మీడియా ప్రతినిధులను సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మల్లేష్ గారు మురళి గారు వీర రెడ్డి గారు మరియు సీనియర్ సిటిజన్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

నగరంలోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు సర్కిల్ల పరిధిలో నిర్మాణంలో ఉన్న పనులు, పెండింగ్ లో ఉన్న నిర్మాణపనుల స్థితిగతులపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి మల్లంపేట్ గ్రామంలోని చిన్నం చెరువు అలుగు నాలా పనులకై మంజూరైన నిధులతో వెంటనే నాలా నిర్మాణ పనులు చేపట్టి దిగువ కాలనీలలోని వరద ముంపు తీవ్రతను తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి. అదేవిధంగా గతంలో ఐజిఆర్ఎస్ నిధుల క్రింద మంజూరైన పార్క్ అభివృద్ధి పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలి. మౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని సర్కిలలో పెండింగ్ సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, ప్యాచ్ వర్క్ పనులను పరితగతిన పూర్తి చేయడంతో పాటు దోమల నివారణకు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేపట్టాలి.ఈ సమావేశంలో మునిసిపల్, ఇరిగేషన్, హెచ్ఎండిఏ, హైడ్రాతో పాటుపలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



# రైల్వే ట్రాక్ మెన్ల సమస్యల పరిష్కారం చేయాలి.

### రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వినతిపత్రం అందసిన మజ్దూర్ యూనియన్ నాయకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

న్యూఢిల్లీ భారతీయ రైల్వే భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంజినీరింగ్ ట్రాక్ మెన్ల పని పరిస్థితులను మెరుగుపరచాలని, పాతకాలపు వర్కింగ్ మ్యానువల్స్‌ను సవరించాలని కోరుతూ మజ్దూర్ యూనియన్ ప్రతినిధుల బృందం రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ ) జనరల్ సెక్రెటరీ శివగోపాల్ మిశ్రా ని కలిసి సమగ్ర మెమోరాండం అందజేసింది.?ఈ సందర్భంగా మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు ట్రాక్ మెన్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. బ్రిటీష్ కాలం నాటి నిబంధనలతో నేటికీ ట్రాక్ మెన్లపై పనిభారం మోపడం అన్యాయమని, పెరిగిన రైళ్ల వేగం సాంకేతికతకు అనుగుణంగా నిబంధనలు మార్చాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు?పనిభారం తగ్గింపు: బ్రిటిష్ కాలం వర్కింగ్ మ్యానువల్స్ మార్చాలని , పని గంటలను రోజుకు 6 గంటలకు పరిమితం చేయాలని కోరారు.

ప్రమోషన్ ఛానల్ ట్రాక్ మెన్లను "టెక్నికల్ కేడర్"గా గుర్తించి, వారి ఎంట్రీ లెవల్ గ్రేడ్ పేను 1800 నుండి 1900కు పెంచాలి. పదోన్నతుల్లో కోటాను పెంచి, సీనియర్లకు ఇతర విభాగాల్లోకి మారే అవకాశం కల్పించాలి. ?మహిళా కార్మికుల సౌకర్యాలు పెరుగుతున్న మహిళా ట్రాక్ మెన్ల కోసం ప్రత్యేక విశ్రాంతి గదులు, మొబైల్ బయో-టాయిలెట్లు ఏర్పాటు చేయాలి నెలకు 3 రోజుల ప్రత్యేక సెలవు మంజూరు చేయాలి.ఇతర డిపార్ట్మెంట్ లో వన్ టైం ట్రాన్స్‌ఫర్ అవకాశం కల్పించాలి అని కోరారు.రక్షణ అలవెన్సులు ట్రాక్ మెన్ల ప్రాణరక్షణ కోసం 'రక్షక్' పరికరాలు ఇవ్వాలి. రిస్క్ అండ్ హార్డ్‌షిప్ అలవెన్స్‌ను బేసిక్ పేలో 30 శాతానికి పెంచాలి. సైకిల్ అలవెన్స్ స్థానంలో మోటార్ సైకిల్ అలవెన్స్ అందించాలి.



అవమానకర పద్ధతుల రూపుమాపు: ఆఫీసర్ల బంగళాల్లో పనులకు ) ట్రాక్ మెన్లను ఉపయోగించడాన్ని వెంటనే నిలిపివేయాలి.

రైల్వే వ్యవస్థను కంటికి రెప్పలా కాపాడే ట్రాక్ మెన్లను కేవలం కూలీలుగా కాకుండా "సాంకేతిక సంరక్షకులు"గా గుర్తించాలని యూనియన్ నేతలు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీధర్, సికింద్రాబాద్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్, అసిస్టెంట్ డివిజనల్ సెక్రెటరీ చిలుకు స్వామి, సెక్రెటరీలు యుగంధర్ యాదవ్, రాజేందర్, సంపత్,అంజి యాదవ్ సాంబాశివుడు, చైర్మన్లు రాజయ్య, బిక్షపతి,సురేష్, రమేష్ బాబు,కృష్ణయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో.

### శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ బ్యానర్ ఆవిష్కరణ.

### బ్యానర్ ఆవిష్కరించిన వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లయన్ ఆడపు రవీందర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం చారు బౌలి పద్మశాలి సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుల డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్ చేతుల మీదుగా భద్రకాళి భద్రేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బ్యానర్ ఆవిష్కరించడమైనది అనంతరం రవీందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బ్రహ్మోత్సవాల సందర్భంగా వరంగల్ హనుమకొండ మరియు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 27 --4 -26 సోమవారం రోజున ఉదయం 9 గంటలకు శ్రీ భద్ర పీఠసేవ కార్యక్రమమునకు పద్మశాలి కుల బాంధవులు పద్మశాలి పరపతి సంఘాల ప్రతినిధులు చేనేత సొసైటీ ప్రతినిధులు కార్మికులు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించగలరని మనవి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు అని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వాడ్నాల నరేందర్ గుండేటి నరేందర్ డిఎస్ మూర్తి బచ్చు ఆనంద్ వైద్యం రాజగోపాల్ మెరుగు అశోక్ గడ్డం రవి. బైరి శ్యామ్ వంగరి సూర్యనారాయణ గుండు కామేశ్వర్ మాస బత్తుల కుమారస్వామి మాటేటి అశోక్ తాళ్ల సమ్మయ్య బైరి మురళీకృష్ణ కుల బాంధవులు పాల్గొన్నారు.



# చుక్కాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఘనంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆలయ ఆవరణలో దాతల సహకారంతో నిర్మించిన కాలక్షేప (ఆశీర్వచన) మండపాన్ని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. అలాగే భక్తుల నివాసార్థం నిర్మించిన గృహాల ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు పలు కాటేజ్ పనులకు శంకుస్థాపన చేశారు.గత సంవత్సరం శంకుస్థాపన చేసిన పనులకు ఏడాది వ్యవధిలోనే ప్రారంభోత్సవం జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ పాత కమిటీ అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యుల పదవీకాలాన్ని మరో మూడు సంవత్సరాల పాటు పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఆలయ కమిటీ చైర్మన్‌గా శనిగరం కమలాకర్ రెడ్డి కొనసాగుతుండగా, సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్ల శంకర్ గౌడ్, నల్ల అంజయ్య, చింతల నర్సింలు కొనసాగనున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,చుక్కాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎంతో మహిమగలదని, స్వామివారి అనుగ్రహంతోనే తనకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కలిగిందని తెలిపారు.మతభేదాలు లేకుండా భక్తి భావంతో సేవ చేయడం తన అదృష్టమని పేర్కొన్నారు.మండుతున్న ఎండల్లో కూడా భారీ సంఖ్యలో వచ్చిన భక్తులను స్వాగతిస్తూ, ఆలయానికి రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యాలు కల్పించడం తనకు లభించిన భాగ్యమని అన్నారు.చైర్మన్ కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి విశేషంగా జరిగిందని ప్రశంసిస్తూ, అందుకే ఆయనను తిరిగి చైర్మన్‌గా నియమించామని తెలిపారు.

ప్రతి ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసిపోతుందని, కోరికలు కోరిన వారికి స్వామివారు వరప్రదుడిగా నిలుస్తారని అన్నారు.భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తాను శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు నర్సింగరావు, రమేష్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, నౌసి నాయక్,




దేవరాజ్ గౌడ్, సుతారి రమేష్, తిరుమల గౌడ్, బల్యాల సుదర్శన్, ఐరెని నరసయ్య, రాజగౌడ్, గంప ప్రసాద్, గోనే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారుల పనితీరుతోనే ప్రభుత్వానికి పేరు.

### గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి బుధవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అందించడంలో గ్రామపాలన అధికారులు, పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం అని,వారి పనితీరును బట్టి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు.గ్రామ స్థాయిలో పనిచేస్తున్న అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.క్రింది స్థాయి అధికారులతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు అవుతాయని తెలిపారు.వేసవిలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని,గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గంజాయి నిర్మూలన పై ప్రత్యేక శుద్ధ తీసుకోవాలని తెలిపారు.




# సావిత్రి బాయి పూలే,జ్యోతిబా పూలే, అంబేద్కర్ ఆశయాల,ఆలోచనల ప్రకారం బీసీ మహిళలకు చట్ట సభల్లో సబ్ కోట ఇవ్వాలి!

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**పొలాస నరేందర్ ఇంచార్జీ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ**

బీసీ సాధికారిత సంఘం వేములవాడ పట్టణ సర్వసభ్య సమావేశం పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో జరిగిందని సమావేశంలో పట్టణ కమీటీ తో పాటుగా 28 వార్డుల వార్డు కమిటీలు, వివిధ బీసీ కుల సంఘాల నేతలు పాల్గొన్నారని బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జీ పొలాస నరేందర్ తెలిపారు.పొలాస నరేందర్ ఇంచార్జీ మాట్లాడుతూ, సావిత్రి బాయి పూలే,మహాత్మా జ్యోతిబా పూలే,భారత రత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా,ఉద్యోగ పరంగా పురుషులతో సమానంగా ఎదగాలని ఎంతగానో శ్రమించారని వారి ఆలోచనలకు,ఆశయాలకు అనుగుణంగా, వారు కన్న కలలు నిజం అయ్యేలా చట్ట సభల్లో మహిళలకు కేటాయించనున్న 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సగ భాగాన సబ్ కోటాన 16.5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అందుకు సంపూర్ణ సహాయ సహకారాలను అందించాలని పాలక పక్షాన్ని, విపక్షాలను కోరుతూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగిందని నరేందర్ తెలిపారు.కేంద్రంలో పెండింగ్లో నున్న రెండు బీసీ రిజర్వేషన్ల బిల్లులను మరియు మహిళ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను, మహిళ రిజర్వేషన్లలో బీసీలకు సబ్ కోటాను కల్పిస్తూ తీర్మాణించాలని అఖిలపక్షాన్ని నరేందర్ కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించి సుమారు 79 ఏండ్లు అయినను చట్ట సభల్లో బీసీల్లో అన్ని కులాలవారు అడుగు పెట్టలేదని, ఇంకెప్పుడు అడుగు పెడుతారని, జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో అన్ని బీసీ కులాలు అడుగు పెట్టి తీరాల్సిందేనని నరేందర్ అన్నారు. రాజకీయంగా ,విద్య,ఉద్యోగాల్లో స్థానిక ఎన్నికల్లో, చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో ఆర్థికంగా , సామాజికంగా,సంక్షేమ పరంగా బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇక సహించేది లేదనీ,బీసీలను బుకాఇస్తే ఊరుకోమని, బీసీ జనాభన రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని నరేందర్ తెచ్చి చెప్పారు.





సమావేశంలో ఇల్లందుల వెంకటేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి,జిల్లా నేతలు ఉయ్యాల భూమయ్య గౌడ్, మల్లారం లింగంపల్లి దేవయ్య, చింతలకోటి రామస్వామి గౌడ్, కుంభం రవి, తూమ్ రాజు కత్రోజు ప్రభాకర్, చేను హెలపతి,అన్నారపు ఇస్థారి, ముద్రకోల లింబాద్రి,ముద్రాకోల గణేష్ ఎట్టెం సాయి కృష్ణ, మొగిలోజు అంజయ్య నాగుల రాము అద్దంకి సత్తయ్య, దాండ్ల జంపయ్య,వావిలాల అనిల్,వావిలాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ బాలికల రెసిడెన్షియల్ హాస్టల్ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**విద్యార్థినులతో మమేకమై ఆశయాలు తెలుసుకున్న కలెక్టర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ దోమకొండ మండలంలోని బాలికల రెసిడెన్షియల్ వసతిగృహాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినులతో మమేకమై, ఒక్కొక్కరితో మాట్లాడి వారి ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకున్నారు. “మీరంతా భవిష్యత్తులో మంచి ఉన్నత స్థాయికి ఎదగాలి. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి” అని విద్యార్థినులకు సూచించారు.వసతిగృహంలో మెనూ ప్రకారం భోజనం సక్రమంగా అందిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులన్నీ విద్యార్థినులకు సక్రమంగా అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, పారిశుధ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్ ని ఆదేశించారు.హాస్టల్కు రావడానికి సి.సి. రోడ్డు మంజూరైనప్పటికీ వీధి దీపాలు లేవని ఎంపీడీవో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్, సంబంధిత జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, ట్రాన్స్కో అధికారులతో మాట్లాడి విద్యుత్ శాఖ సహకారంతో వైరు గుంజి వీధిదీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ పనులను గ్రామ పంచాయతీ నిధులు మరియు జిల్లా కలెక్టర్ నిధులతో వెంటనే పూర్తి చేయాలని సర్పంచ్ కి సూచించారు.అదేవిధంగా కాంపౌండ్ వాల్ పడిపోయిన విషయాన్ని గమనించి, దాని మరమ్మత్తు పనులపై జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారితో మాట్లాడి, కాంపౌండ్ వాల్ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ తిరుమల గౌడ్, జిల్లా కోఆర్డినేటర్ శివరాములు, ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ సుధాకర్, ఎంఈఓ విజయ్ కుమార్, ఎంపీఓ రవికుమార్, ప్రిన్సిపాల్ చైతన్య సుధ, పంచాయతీ కార్యదర్శి తదితరులు









# రైతు బిడ్డ ప్రతిభకు రాష్ట్ర స్థాయి గుర్తింపు





**ఇంటర్ బైపీసీ ఫలితాల్లో స్టేట్ 5వ ర్యాంక్ సాధించిన శ్రీహర్షిత్**

**శ్రీహర్షిత్ కృషి అభినందనీయం**

**లక్ష్యసాధనలో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు**

**చదువు భయం కాదు.. భవిష్యత్తును మార్చే శక్తి: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థి శ్రీహర్షిత్ తన అసాధారణ ప్రతిభతో రాష్ట్ర స్థాయిలో మెరిశాడు. దేవునిపల్లి మైనారిటీ జూనియర్ రెసిడెన్షియల్ కాలేజీ (వీ=జీజ)లో బైపీసీ విభాగంలో విద్యనభ్యసిస్తున్న హర్షిత్, ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో 440 మార్కులకు గాను 435 మార్కులు సాధించి రాష్ట్రంలోనే 5వ ర్యాంక్ను కైవసం చేసుకున్నాడు. ఒక సామాన్య రైతు కుటుంబ నేపథ్యం నుండి వచ్చి, పరిమిత వనరులతో పట్టుదలతో చదివి ఈ విజయాన్ని సాధించడం అభినందనీయమని జిల్లా అధికారులు మరియు విద్యావేత్తలు ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, శ్రీహర్షిత్ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి సాధించిన ఫలితాలను చూసి సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో హర్షిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువు పట్ల హర్షిత్ చూపిన నిబద్ధత మరియు క్రమశిక్షణే అతన్ని ఈ స్థాయిలో నిలబెట్టాయని కొనియాడారు. కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఏదీ అసాధ్యం కాదని హర్షిత్ నిరూపించాడని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. “చదువు అనేది భయం కాదు, అది మీ భవిష్యత్తును మార్చే గొప్ప శక్తి” అని సందేశం ఇచ్చారు. ప్రతి విద్యార్థి హర్షిత్ను స్ఫూర్తిగా తీసుకుని, కృషి మరియు పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా చదివితే ఉన్నతమైన విజయాలు సొంతమవుతాయని తెలిపారు. శ్రీహర్షిత్ విజయం జిల్లాలోని విద్యార్థులందరికీ ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ ను వీడను, బీజేపీలో చేరను

**-నేను పార్టీ మారుతున్నానన్నవార్తలు నిరాధారం**

**-తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నేత జీవన్ రెడ్డి**

**-కాంగ్రెస్, బీజేపీ కుట్రలో భాగమే నాపై దుష్ప్రచారం**

**-కంఠంలో ప్రాణమున్నంత వరకూ కేసీఆర్ బాట వీడను**

**హైదరాబాద్, ఏప్రిల్22 నీలగిరి వార్త ఆర్మూర్ ప్రతినిధి:**



తాను బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలోకి మారుతున్నానని కొన్ని వార్తా సంస్థల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తాను జీవితంలో ఎప్పుడూబీ ఆర్ఎస్ ను వీడను, బీజేపీతో సహా మరే పార్టీలో చేరను అని ఆయన స్పష్టం చేశారు.రాజకీయంగా తనను ఎదుర్కొనే దమ్ము లేను కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఒక పథకం ప్రకారం సాగిస్తున్న కుట్రలో భాగమే తనపై ఈ దుష్ప్రచారం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తన కంఠంలో ప్రాణమున్నంత వరకూ కేసీఆర్ బాట వీడనని, చివరి వరకు గులాబీ నీడలోనే రాజకీయాలు చేస్తానని ఆయన అన్నారు. తాను రాజకీయ ఓనమాలు దిద్దుకున్న పార్టీ బీఆర్ఎస్ అని, తన రాజకీయ గురువు, ఆరాధ్య దైవం కేసీఆర్ అని జీవన్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలో చేరడానికి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీని ఢిల్లీలో కలిసినట్టు కట్టుకథలు ప్రచారం చేసురున్నారని ఆయన మండిపడ్డారు. నిజానికి తాను ఏ కేంద్ర మంత్రిని కలవలేదని, తాను హైదరాబాద్ లోనే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పేక్ ప్రచారాలు మానుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటానని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

# కామారెడ్డి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అమ్మవారి జయంతి వేడుకలు

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేత**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

కామారెడ్డిపట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టిన అమ్మవారి జయంతి ఉత్సవాలకు సన్నాహాలు ముమ్మరమయ్యాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని సంఘ ప్రతినిధులు కోరారు. బుధవారం కామారెడ్డిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసిన బృందం, ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించింది.ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వహణ మరియు ఏర్పాట్లపై ఆయనతో చర్చించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, మొగిలిపల్లి భూమేశ్ గుప్తా, మానస రాజేందర్, పేపర్ శ్రీనివాస్, వలపిశెట్టి భాస్కర్, మొగిలిపల్లి రమేష్, వెంకటేశ్ సీను, పెన్సిల్నర్ శ్రీకాంత్, గంప ప్రసాద్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శాంతియుతంగా నిరసన తెలపండి

**అశాంతి సృష్టించే వారిపై కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో చట్టం మరియు శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో సమ్మె చేసే హక్కు ఉన్నప్పటికీ, అది ప్రజలకు ఇబ్బంది కలగకుండా శాంతియుత మార్గంలోనే సాగాలని ఆయన స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బంది కలిగితే ఉపేక్షించం.సమ్మె వల్ల విద్యార్థులు, ఉద్యోగులు మరియు అత్యవసర సేవలు పొందే సామాన్య ప్రజలు రవాణా పరంగా ఇబ్బందులు పడకుండా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక సూచనలు చేశారు.విధుల నిర్వహణకు రక్షణ: ప్రైవేట్ డ్రైవర్లు లేదా తిరిగి విధుల్లో చేరే ఆర్టీసీ సిబ్బందికి పూర్తిస్థాయి పోలీస్ రక్షణ కల్పించబడుతుంది. విధులకు హాజరయ్యే వారిని అడ్డుకున్నా లేదా భయభ్రాంతులకు గురిచేసినా వారిపై 100% చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం. బస్సు డిపోలు, ప్రధాన కూడళ్లు మరియు బస్టాండ్ పరిసరాల్లో అదనపు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశాం. సీసీటీవీ నిఘాతో పాటు ముమ్మర పెట్రోలింగ్ కొనసాగుతోంది.ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించినా, అధికారులపై దాడులకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారిపై శాఖాపరమైన చర్యల నిమిత్తం రిపోర్టులు పంపడం జరుగుతుంది.బుధవారం కామారెడ్డి బస్టాండ్లో నిలిపి ఉంచిన బస్సు టైరులో గాలి తీసివేసి, ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించిన ఘటనను ఎస్పీ తీవ్రంగా ఖండించారు. ఈ ఉదంతంలో పాల్గొన్న వారిపై ఇప్పటికే ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం మరియు పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన నేరాల కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రజలు, ఉద్యోగులు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

